వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 04, మార్చి 2024 16 పేజీలు




# నిండు జీవితానికి రెండు చుక్కలు

**కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**




*మహబూబాబాద్, ప్రభాతవార్త* నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతగానో తొడ్పడు తాయని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో స్థానిక గుమ్మనూరు ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో..

16లో...



- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు, ముఖ్యనేతలకు గాలం
- వరంగల్ మునిసిపల్ పీఠం 'హస్త'గతం కోసం ప్రయత్నం
- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న బీఆర్ఎస్ నేతలు చక్రం తిప్పుతున్న మంత్రి కొండా దంపతులు
- బీజేపీలో చేరనున్న మాజీ ఎమ్మెల్యే అరూరి, మాజీ ఎంపీ సీతారాంనాయక్ ?
- బీఆర్ఎస్ నేతల ఉక్కిరిబిక్కిరి
- వేగంగా మారుతున్న సమీకరణాలు
- లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు బీటలు



2లో..

# 'కారు' వాష్‌ఔట్

**ప్రభాతవార్త, వరంగల్ :** బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగలనుంది. పలువురు ముఖ్య నేతలు కాంగ్రెస్, బీజేపీ వైపు చూస్తున్నారు. కారు దిగే దిశగా అడుగులు వేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో రాజకీయసమీకరణాలు శరవేగంగా మారిపోతున్నాయి. దీంతో రాజకీయ వలసలు ఊపందుకున్నాయి. తమ రాజకీయ భవిష్యత్‌కు కోసం బీఆర్ఎస్ నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి రావడంతో తమ సన్నిహితులతో ఎడతెగని చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. పలువురు ముఖ్యనేతలు కారు దిగేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. దీంతో లోక్‌సభ ఎన్నికల వేళ కారు వాష్ ఔట్ అయే పరిస్థితి నెలకొంది.

**హస్తం వైపు కార్పొరేటర్లు..**

రాబోయే లోక్‌సభ ఎన్నికలకు దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ చేరికలకు పదను పెట్టింది. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు జోరుగా కసరత్తు నడుస్తోంది. అలాగే వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే ఆరుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. మరికొందరు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు మంతనాలు సాగిస్తున్నారు. ఈ

2లో..

**కాంగ్రెస్ వైపు చూస్తున్న సుధారాణి ?**

# కారు దిగనున్న వరంగల్... మేయర్



**ప్రభాతవార్త, వరంగల్ :** మరికొద్ది రోజుల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వరంగల్‌లో రాజకీయ సమీ కరణాలు శరవేగంగా మారు తున్నాయి. ప్రతిష్టా త్మకమైన వరంగల్ మేయర్ పీఠంపై కాంగ్రెస్ కన్నేసింది. ఇప్పటికే వరంగల్ లోని ఆరుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరికొద్ది మంది కూడా వెళ్లేందుకు ముహుర్తం ఖరారు చేసుకున్నారు. ఈ క్రమంలో ఆదివారం బీఆర్ఎస్‌కు చెందిన గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఆదివారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. దీంతో అమె కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు

2లో..

# గ్రేటర్‌పై కొండా.... చూపు




- -ఆపరేషన్ 'ఈస్ట్' సక్సెస్
- -హస్తం వైపు కార్పొరేటర్లు, నాయకులు
- -సీఎం సమక్షంలో చేరనున్న 15 మంది

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:* గ్రేటర్ వరంగల్ పీఠంపై కొండా దంపతులు దృష్టి సారించారు. మేయర్, డిప్యూటి మేయర్ పీఠాలను ఎలాగైనా దక్కించుకోవాలనే ఉద్దేశంతో కొద్ది రోజులుగా తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో పాటు ముఖ్య నాయకులతో తరుచూ సమావేశం అవుతూ వస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం కూడా సమావేశం అయ్యారు. పార్టీలో చేరిన తరువాత ఎలాంటి ఇబ్బందులకు గురిచేయొద్దని. గతంలో జరిగినట్లు పునరావృతం కావొద్దని కొండా దంపతుల నుంచి స్పష్టమైన హామీ తీసుకున్నట్లు తెలిసింది. దీంతో వారి చర్చలు సఫలం

వివరాలు 16లో..

# కారు వాషౌట్..!

మొదటి పేజి తరువాయి :

ఈ క్రమంలోనే గ్రేటర్ వరంగల్ మునిసిపల్ పీఠంపై కొండా దంపతులు దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో తీవ్రంగా చర్చలు జరుపుతున్నారు. కాంగ్రెస్‌లో పార్టీలో తగిన గుర్తింపు ఇస్తాం.. ఎలాంటి ఇబ్బందులు జరగవని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఓ బీఆర్ఎస్ చెందిన 15 కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరు తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో వరంగల్ మునిసిపల్‌లో బీఆర్ఎస్‌ను ఖాళీ చేయించి పీఠం 'హస్త'గతం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు.

**మేయర్ సుధారాణి వస్తే.. మేం రాం..!**

గ్రేటర్ వరంగల్ మునిసిపల్ మేయర్ గుండు సుధారాణితో పాటు కొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. దీంతో ఆమె కాంగ్రెస్‌లో జాయిన్ అయితే తాము రామని మిగితా కొందరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో కాంగ్రెస్ చేరికలపై ఉత్కంఠంగా మారింది.

**బీజేపీ వైపే అరూరి, సీతారాంనాయక్..!**

బీఆర్ఎస్ ముఖ్యనేతలు కొందరు కారు దిగి కమలం పార్టీలో చేరే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. బీజేపీ నేతలు పలువురి బీఆర్ఎస్ నాయకులకు టచ్‌లోకి వెళ్లారని ప్రచారం జరుగుతుంది. మహబూబాబాద్ ఎస్టీ రిజర్వుడు లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలో దింపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. అలాగే వరంగల్ ఎస్సీ రిజర్వుడు స్థానం నుంచి బలమైన బీజేపీ ఎంపీ అభ్యర్థిని దింపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌పై కొద్దిగా అసంతృప్తిగా ఉన్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ కారు దిగేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. ఈ క్రమంలోనే బీజేపీ నాయకత్వం అరూరి రమేష్ టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం. ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశిస్తున్న వీరు ప్రధాని మోదీ చరిష్మా తమ గెలుపునకు దోహదపడుతాయని ఆశిస్తున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే సోమ, మంగళవారం రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో వీరితో పాటు మరికొందరు బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరుతారని ప్రచారం జరుగుతోంది.

# కారు దిగనున్న వరంగల్ మేయర్

మొదటి పేజి తరువాయి :



మరికొద్ది రోజుల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వరంగల్‌లో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రతిష్ఠాత్మకమైన వరంగల్ మేయర్ పీఠంపై కాంగ్రెస్ కన్నేసింది. ఇప్పటికే వరంగల్‌లోని ఆరుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరికొద్ది మంది కూడా వెళ్లేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు. ఈ క్రమంలో ఆదివారం బీఆర్ఎస్‌కు చెందిన గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఆదివారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. దీంతో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చాలా రోజుల నుంచి వస్తున్న ఊహాగానాలు నిజమేనని..ఆమె చేరిక లాంఛనమే అని తెలుస్తోంది. కానీ, గుండు సుధారాణి కాంగ్రెస్‌లోకి వస్తే ..మీ ఏవరం కూడా రామని బీఆర్ఎస్‌కు చెందిన మెజారిటీ కార్పొరేటర్లు స్పష్టం చేసినట్లు సమాచారం. ఏదేమైనా ఈ విషయంపై సోమవారం స్పష్టత వస్తుందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు.

# రేగొండ పిహెచ్‌సీ వైద్యాధికారిణీపై సిబ్బంది ఫిర్యాదు

**-విచారణకు ఆదేశించిన డిఎంఅండ్‌హెచ్ఓ**

**-కంటివెలుగు నిధులు కాజేసినందుకేనా..!?**

**-సబ్‌సెంటర్ నిధులు గోప్యంగా ఉంచడం పైనేనా..?**


*రేగొండ, మార్చి 3, ప్రభాతవార్త*




మండలకేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిని డాక్టర్ హిమబిందుపై వైద్య సిబ్బంది డిఎంహెచ్ఓకు ఫిర్యాదు చేశారు. స్థానిక వైద్య సిబ్బంది మొత్తం వైద్యాధికారిపై పలు ఆరోపణలు చేస్తూ లెటర్‌పై రాసి డిఎంఅండ్‌హెచ్ఓ ఆఫీస్‌లో ఇన్వార్డులో ఇచ్చినట్లు తెలిసింది. ఈసంఘటనపై డిఎంఅండ్‌హెచ్ఓ విచారణకు ఆదేశించినట్లు సమాచారం. కాగా అసలు వైద్యాధికారిపై సిబ్బంది ఏవిషయంలో విచారణ జరిపారు అనేది చర్చనీయాంశంగా మారింది. కంటి వెలుగు డబ్బులు ప్రభుత్వం నుండి వచ్చినప్పటికీ వైద్యాధికారిణీ ఇవ్వలేదని ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో రోజుకు ఒక సెంటర్ నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.1500 ఖర్చు చేసింది. సుమారు ఒక్క సెంటర్‌కు 30వేల రూపాయాలు ఖర్చు కాగా ఈమొత్తాన్ని సిబ్బంది ఖర్చు చేసినట్లు తెలిసింది. సిబ్బందికి ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులు వైద్యాధికారి ఇవ్వాల్సి ఉండగా కొంతకొంత డబ్బులు ఇచ్చి మిగతాది ఆమె కాజేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలో 12సబ్ సెంటర్లకు గాను రేగొండ మినహా 11పల్లె దవాఖానాలుగా గుర్తింపు పొందాయి. పల్లె దవాఖానా నిర్వహణకు గాను ప్రభుత్వం సంవత్సరానికి రూ.50వేలను మంజూరు చేస్తుంది. ఇట్టి నిధులు ఖర్చు చేయకపోతే తిరిగి వెనుకకు వెళ్లిపోతాయి. ఇప్పటి వరకు ఒక్క సబ్ సెంటర్ నిధులు కూడా వైద్యాధికారిణీ ఖర్చు చేయలేదని తెలిసింది. కానీ పల్లె దవాఖాన నిర్వాహణ, స్టేషనరీ ఖర్చుల కోసం వైద్య సిబ్బంది జీతాల్లో నుండి ఖర్చు చేసుకుంటున్నారని తెలిసింది. కనీసం నెల నెల పల్లె దవాఖాన రూమ్‌రెంట్ కూడా ఇవ్వకపోవడంతో సిబ్బందిపై భారం పడుతుందని తెలిసింది. ప్రతినెల పిహెచ్‌సీలో ఆశావర్కర్ల సమావేశం నిర్వహిస్తారు. ఈసమావేశ నిర్వహణ కోసం నిధులు వస్తాయి కానీ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదని పలువురు ఆశా వర్కర్లు ఆరోపించారు. నిధుల వివరాలను కొంతమంది వైద్య సిబ్బంది అడిగినందుకు వారిని ఇబ్బందులకు గురిచేస్తుంది అని తెలిసింది. ఈవిషయాలపై వినతి పత్రం రూపంలో వైద్య సిబ్బంది డిఎంఅండ్‌హెచ్ఓకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈవిషయమై డిఎంఅండ్‌హెచ్ఓను వివరణ కోరగా సిబ్బంది ఫిర్యాదు చేసింది వాస్తవమేనని అన్నారు. పూర్తి వివరాలు తర్వాత తెలియజేస్తామని మీటింగ్‌లో ఉన్నానని అన్నారు. పిహెచ్‌సీ వైద్యాధికారి హిమబిందును వివరణ కోరగా ఎవరు ఫిర్యాదు చేశారు. ఎందుకు చేశారు కూడా నాకు తెలియదని అన్నారు.

# 6572 మంది చిన్నారులకు పోలియో చుక్కలు

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 3:*



పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి అనుముల మండలంలోని 7823 మంది చిన్నారులకు గాను 6572 మంది 0-5 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులకు 52 బూతులలో పోలియో చుక్కలను వేసినట్లు హాలియా పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణ తెలిపారు. ఉమ్మడి అనుముల మండలంలో 85 శాతంగా పల్స్ పోలియో నమోదు అయిందని, ఇంకా 15 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉందని మరో రెండు రోజులు కూడా ప్రతి ఇంటికి వచ్చి విచారణ చేసి పోలియో చుక్కలు వేస్తామని అవగాహనతో ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయా పోలింగ్ బూతుల్లో కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, కిరాణ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు శ్రీనివాస్, కొండూరు వెంకటేశ్వర్లు, మంచుకొండ వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో మోతీలాల్, పీహెచ్ఎన్ లూత్రి మేరీ, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్లు సైదులు, దయాసాగర్, లకుపతి, జావిద్, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు , అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

**: మున్సిపల్ చైర్మన్ రాజు**

*చౌటుప్పల్, మార్చి 3 ప్రభాతవార్త*

పోలియో రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమన్ని ఆదివారం స్థానిక కమ్యూనిటి హెల్త్ సెంటర్, స్థానిక ఆర్టీసి బస్టాండ్‌ల వద్ద దివీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోలియో చుక్కల పంపిణీ కార్య క్రమాన్ని సున్నా నుంచి ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని పోలియో రహిత సమాజ స్థాపన కోసం పాటు పడాలన్నారు. అదే విధంగా పోలియో చుక్కల పంపిణీ కేంద్రాన్ని దివీస్ యాజమాన్యం సహకారంతో వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. సోమ, మంగళవారాలు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు వేయనున్నారు. మొదటి రోజు మండల వ్యాప్తంగా 5746 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని నిర్ణయించుకోగా, 5614 మంది 97 శాతం పోలియో చుక్కలు వేయించడం జరిగిందని చౌటుప్పల్ పిహెచ్‌సి వైద్యాధికారి డా॥కాటం రాజు తెలిపారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్ బాబా షరీఫ్, డా॥సుమన్ కళ్యాణ్, ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు, హెచ్ఇఓ సత్యనారాయణ, ఇస్తారి, వైద్య సిబ్బంది శశికళ, జాన్సీ, సౌజన్య, పారిజాత, శ్రీనివాస్, ఉమారాణి, ప్రవీణ్‌రెడ్డి, గంగాధర్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..**

చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిసి మెంబర్ గోశిక కరుణాకర్, క్లబ్ అధ్య క్షులు కటకం ప్రశాంత్, ఉపాధ్యక్షులు అతహార్‌పాషా, సభ్యులు కాంశెట్టి చంద్రశేఖర్, సత్యనారాయణ తదితరులున్నారు.

**దండుమల్కాపురంలో..**

మండలంలోని దండుమల్కాపురం గ్రామంలోని సబ్ సెంటర్‌లో పోలియో చుక్కల పంపిణీ కేంద్రాన్ని ఎంపిటిసి చిట్టెంపల్లి శ్రీనివాస్‌రావు ఆదివారం ప్రారంభించి పోలియో చుక్కలు వేశారు. ఈ కేంద్రాన్ని స్పెషల్ ఆఫీసర్ నాగరాజు సందర్శించగా, కార్యక్రమంలో ఎఎన్ఎం దేవిక, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.



# గుర్రంపోడ్ గ్రామశాఖ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా రావుల సైదులు ఎన్నిక

*గుర్రంపోడ్, మార్చి 03, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ గ్రామశాఖ కల్లుగీత అధ్యక్షులుగా రావుల సైదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు ఐతగోని వెంకటేష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి దశరథ అధ్యక్షతన గుర్రంపోడ్ గ్రామశాఖ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు రావుల సైదులు గౌడ్ (పుల్లయ్య) ఉపాధ్యక్షులుగా వడ్లగోని సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వడ్లగోని రాంబాబు గౌడ్, సభ్యులుగా రావుల శంకరయ్య, చామకూరి సత్తయ్య, సూర్య నరసింహ, చలమల్ల మనోహర్, రావుల యాదమ్మ, వందుల మూరాంత ^కాలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.



# చుక్కల మందుకు చక్కని స్పందన

నెల్లికుదురు,మార్చి 3, ప్రభాతవార్త

0నుండి5 సంవత్సరాల పిల్లల నిండు జీవితాల రక్షణకు పోలియో చుక్కలు వేయించుకోవడానికి మండల వ్యాప్తంగా నిర్వహించిన పోలియో చుక్కల ప్రత్యేక కార్యక్రమానికి చక్కని స్పందన రావడంతో చొరవ పల్స్‌పోలియో కార్యక్రమంలో మొదటి రోజైనా ఆదివారం 95శాతం చిన్నారులకు పోలియో చుక్కలను విజయవంతంగా వేయించినట్లు స్థానిక డాక్టర్ వంశీక్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని వివిధ గ్రామాల్లోని 0నుండి5సంవత్సరాల చిన్నారులు 4867మంది ఉండగా, 4621మందికి మండలంలోని 40పోలింగ్ బూతులతోపాటు 1 మొబైల్ టీం ద్వార పోలియో చుక్కలు వేసి 95శాతం పూర్తి చేశామని, మిగితా 5శాతం చిన్నారులకు మిగిలిన రెండు రోజుల్లో పోలియో చుక్కులు వేసి 100శాతం పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.







నర్సింహులపేటలో......

నర్సింహులపేట : పోలియో నిర్మూలను ప్రతి ఒక్కరు కృషిచేయాలని దంతాలపల్లి పిఎచ్‌సి వైద్యులు చైతన్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండలంలో 31 బూతులు ఏర్పాటు చేశామని అందులో 20బూతులు నర్సింహులపేట మండలంలో, 10దంతాలపల్లి మండలంలో ఏర్పాటు చేయడంతోపాటు హైవేపై ప్రత్యేక శిభిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో 4306మంది చిన్నపిల్లలకుగాను 76శాతం మంది చిన్నారులకు ఆదివారం పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు.

చిన్నగూడురులో....

చిన్నగూడురు : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వైద్యశాఖ ఆధ్వర్యంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జయ్యారం గ్రామంలో జరిగిన పోలియో కార్యక్రమంలో ఎంపిపి పద్మావెంకటరెడ్డి, చిన్నగూడూరులో వైస్ ఎంపిపి పిల్లి వీరన్న, గుండంరాజుపల్లి గ్రామంలో జెడ్పిటిసి మూల సునీత మురళీధర్‌రెడ్డి, ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ ప్రవీణ్, విస్సంపల్లిలో ఎంపిడివో రామారావులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేసి పోలియో రహిత మండలంగా తీర్చిదిద్దాలని అందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నర్సింహులపేట,మార్చి 3, ప్రభాతవార్త

అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐఅర్‌టియు విశ్రాంత ఉద్యోగి అప్పికట్ల భరత్ భూషన్, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు చింతకింది కాశీం, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, స్థానిక ఎస్సై గుండ్రాతి సతీష్ అన్నారు. ఆదివారం మండలంలోని జయపురం గ్రామంలో భారతం౯త్న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా హాజరై, స్ధానిక విరాళాల దాతలతో కలిసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..న్యాయ సామాజిక, ఆర్ధిక శాస్త్రాలలో పరిశోధనలు చేసిన గొప్పవ్యక్తిగా కొనియాడారు. దళితుల సామాజిక రాజకీయ హాక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థకోసం కృషిచేసిన మహానీయుడన్నారు. అంబేడ్కర్ ద్వారనే ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్గిందన్నారు. మారుమూల జయపురం గ్రామంలో ఇంతపెద్ద ఎత్తున అంబేడ్కర్ విగ్రహాం చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహా దాతలు వరంగల్ డిసిసిబి డిజిఎం జంపాల అశోక్, హన్మకొండ ఎక్సైజ్ ఎస్సై చందు వెంకన్న, డిసిసిబి మేనేజర్ రజిత, అసిస్టెంట్ మేనేజర్ యశ్వంత్, నగరగంటి స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ మందుల యాకన్న, ఎంపిటీసి నెలకుర్తి మంజూష, ఉపసర్పంచ్ రావుల బక్కమ్మ, నిర్వహాణ కమిటీ సభ్యులు మందుల యాకుబ్, మందుల అర్జున్, మందుల సమర, రామ్మూర్తి, చుక్క వెంకన్న, మందుల పరుశరా ములు, చుక్క మురళి, మందుల రవి, చుక్క అశోక్, వేణు, గౌరవ సలహాదారులు మందుల ఉప్పలయ్య, మందుల వెంకన న్న, భాస్క ర్, సు ధాకర్, ఉప్పలయ్య ,ఎల్లయ్య, వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి నిర్మాణానికి ఇసుక అనుమతి ఇప్పించాలి

చిన్నగూడూరు,మార్చి3,ప్రభాతవార్త

పేదొడి ఇంటి నిర్మాణానికి ఇసుక అనుమతి ఇప్పించాలని ఉగ్గంపల్లి సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కమిటీ సభ్యులు ఎడ్ల మల్లయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పోలీసుల అండతోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్నారు. సామాన్యుడు తన ఇంటి నిర్మాణంకై ఇసుక కోసం వెళితే పోలీసుల అనుమతి లేదంటూ అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ట్రాక్టర్ ఓనర్లు, అధికారుల మద్య ఒప్పందం కుదుర్చుకొని ఇసుక దందా నడిపిస్తున్నారన్నారు. ఇంటి నిర్మాణం చేసుకునే సామాన్యుడికి అధికారులు ఇసుక అనుమతి ఇవ్వాలన్నారు. అక్రమ వ్యాపారస్థులకు సహకరించే అధికారులపై కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామన్నారు. న్యాయంగా అనుమతులు ఇస్తే అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో తమవంతు సహకారం ఉంటుందన్నారు.



## తొర్రూరు వార్త

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రేస్ పార్టీ లక్ష్యం

నర్సింహులపేట,మార్చి 3, ప్రభాతవార్త



అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రేస్ పార్టీ లక్ష్యమని పార్టీ మండల నాయకులు ఫకిరతండా మాజీ సర్పంచ్ భూక్య శంకర్ అన్నారు. ఆదివారం ఫకిరాతండాలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ డాక్టర్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు ఫకిరతండా ఇందిరమ్మ ఇండ్ల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా భూక్య రాంబాబు, ఉపాధ్యక్షులుగా మాలోతు రాజేష్, ప్రధాన కార్యదర్శిగా కిషన్, సహాయ కార్యదర్శిగా రెడ్డి కృష్ణ, కోశాధికారిగా ఉదయ్, కిషన్ సభ్యులుగా బీమాను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ కార్యవర్గం మాట్లాడుతూ....ఎమ్మెల్యే సహాకారంతో ఇండ్ల నిర్మాణంలో తండాలో ప్రతి ఒక్కరి న్యాయం చేసెందుకు కృషిచేస్తామన్నారు.

# అఫరేషన్ థియోటర్‌లో బర్తుడే వేడుకలపై ఉన్నతాధికారులు విచారణ

తొర్రూరు, మార్చి 3, ప్రభాతవార్త



ప్రభుత్వ అస్పత్రిలో 'మందు విందు' అనే కథనం వార్త పత్రికలో ఆదివారం వచ్చిన నేపద్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు సంబందిత అస్పత్రిలో తొర్రూరు అర్డీఓ నర్సింహారావు, తహాశీల్దార్ వినోద్‌కుమార్, ఎస్సై జగదీష్‌లు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అర్డీఓ నర్సింహారావు మాట్లాడుతూ...పత్రికలో వచ్చిన కథనం మేరకు అస్పత్రిలో విచారణ చేపట్టామని, తుది నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందచేయనున్నట్లు తెలిపారు.

# తండావాసులకు మంచినీటి కష్టాలు 2నెలలుగా అందని బగీరథ నీరు

ఇనుగుర్తి,మార్చి 3, ప్రభాతవార్త

మండలంలోని లాలుతండా గ్రామపంచాయతీ పరిధిలోని రూప్లతండ, రామ్‌తండా, వీరారెడ్డిపల్లి, మాస్కుట తండా, ఏడు గుడిసెల తండాలోని ప్రజలకు తాగునీటి కష్టాలు మొదలైయ్యాయి. గత 2నెలలుగా మిషన్ భగీరథ నీరు రాకున్న, రాలేదని అర్‌డబ్లుఎస్ ఏఈ శివకుమార్, మిషన్ బగీరథ ఏఈ రాజేందర్ అధికారులకు తెలియచేసినా పట్టించుకునే వారే కరువయ్యారని సంబందిత తండాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుని మంచినీటి కష్టాను తొలగించాలని కోరుతున్నారు.

# పోలీయో రహిత సమాజంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## -మండలాల్లో పల్స్

## పోలీయో విజయవంతం

కాటారం, మార్చి 3, ప్రభాతవార్త

పల్స్ పోలీయో చుక్కల కార్యక్రమాన్ని కాటారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక ప్రారంభించారు. మండలంలో మూడు రోజుల పాటు పోలీయో చుక్కల కార్యక్రమం ఉంటుందని, 0నుండి 5సంవత్సరాల లోపు చిన్నారులకు పోలీయో చుక్కలు వేయించాలని కోరారు. ప్రభుత్వం ఈనెల 5వరకు మూడు రోజుల పాటు పోలీయో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కావున మండల పరిధిలోని ప్రాథమిర ఆరోగ్య కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీయో చుక్కలు వేసే క్రమంలో నిర్లక్ష్యం వహించవద్దని వైద్య సిబ్బందికి సూచించారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలో కాటారం ఎంపిటీసీ-3 జాడీ మహేశ్వరి-రమేష్ ప్రారంభించారు. కాటారం పిహెచ్‌సీ పరిధిలోని 35బూత్‌లలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేస్తారని డాక్టర్ మౌనిక తెలిపారు. కాగా పోలీయో చుక్కల కార్యాక్రమాన్ని వారు మండలంలో కలియ తిరిగి పరిశీలించారు. మండలంలో మొత్తం 99.1% పోలీయో చుక్కలు వేయించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



**మహాముత్తారంలో..**

మహాముత్తారం మండలంలో 5ఏండ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలీయో చుక్కలను వేసినట్లు డాక్టర్ సందీప్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. 25టీంలు, ఒక ట్రాన్స్‌సీస్ పాయింట్, ఒక మొబైల్ టీంను ఏర్పాటు చేసి చిన్నారులకు పోలీయో చుక్కలను చేసినట్లు తెలిపారు. మండలంలోని వివిధ పోలీయో బూతులను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిని డాక్టర్ అన్వేషిని పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ సందీప్, సీహెచ్ఓ విద్యాసాగర్, సూపర్‌వైజర్లు హేమలత, రమాదేవి, యంఎల్‌హెచ్‌పీ డాక్టర్‌లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**కాళేశ్వరం(మహదేవపూర్)లో..**

మహదేవపూర్ మండలంలో ఆదివారం పోలీయో చుక్కల కార్యక్రమాన్ని ఎంపిపి రాణిబాయి-రామారావు ప్రారంభించి మాట్లాడారు. మండలంలో మూడు రోజుల పాటు పోలీయో చుక్కల కార్యక్రమం ఉంటుందని, చిన్నారులకు పోలీయో చుక్కలు వేయించాలని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీయో చుక్కల విషయంలో ఏఒక్క ఇంటిని కూడా విస్మరించ కూడదని తెలిపారు. వైద్య సిబ్బంది తమకు అప్పగించిన గ్రామాలు, వార్డులలోని ఇండ్లలో తిరుగుతూ చిన్నారులందరికీ పోలీయో చుక్కలు వేయాలన్నారు. కాళేశ్వరం, అంబట్‌పల్లి పీహెచ్‌సీల పరిధిలోని తొమ్మిది సబ్ సెంటర్‌లలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటకి తిరిగి పోలీయో చుక్కలు వేస్తారని ఎంపిపి తెలిపారు.




# కవి సమ్మేళనంలో ప్రశంసాపత్రం అందుకున్న చల్ల సునీత

కాటారం, మార్చి 3, ప్రభాతవార్త



ఉదయ సాహితి కరీంనగర్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి మహిళా కవి సమ్మేళనంలో కాటారం కేజీబివి ప్రిన్సిపాల్ చల్ల సునీతా-సంపత్ కవితా గానం చేశారు. కరీంనగర్ కోర్టు సివిల్ జడ్జీ సరళరేఖ, ఎర్రం రాజారెడ్డి, దాస్యం లక్ష్మయ్య, రేళ్ల సంజీవ్ చేతుల మీదుగా సన్మానం, ప్రశంసాపత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కేజీబివి పాఠశాల సిబ్బంది, కవులు, రచయితలు, ప్రముఖులు, పురప్రముఖులు, గ్రామస్థులు అభినందించారు.

# ఎస్ఐని కలిసిన పలు పార్టీల నాయకులు

చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల నూతన ఎస్ఐ గూడ మనోజ్‌ను ఆదివారం వివిధ పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన ఎస్ఐగా విధుల్లో చేరడంతో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఎస్ఐ అరుణ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరోద్దీన్, తిమ్మరాయినిపహాడ్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దేవరాజ్ తదితరులు ఉన్నారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కందికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎస్ఐని కలిసి శాలువా కప్పి సన్మానించి బోకే అందించారు. వీరి వెంట పార్టీ నాయకులు, జున్నుతుల రాంరెడ్డి, కుండె మల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబయ్య తదితరులు ఉన్నారు. కాగా అంతకు ముందు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆకుపల్లి అజయ్ మైదం అనిల్, మహ్మద్ ఆసీఫ్, ఒరుగంటి అనిల్‌కుమార్‌లు ఎస్ఐని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

# గుండెపోటుతో చిరువ్యాపారి మృతి

నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త



మండలంలోని రాజపల్లి గ్రామానికి చెందిన సముద్రాల రాజు(44) ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. శనివారం ఛాతినొప్పితో బాధపడుతున్న రాజును కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే రాజు మృతిచెందినట్లు వైద్యులు గుర్తించారని మృతుని బంధువులు తెలిపారు. గ్రామంలో కిరాణం షాపు నిర్వహిస్తూ జీవనం గడిపే రాజుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతితో ఆ కుటుంబం దు:ఖసాగరంలో మునిగింది.

# పల్స్‌పోలియో కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా అధికారి

చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త



మండలంలో ప్రారంభమైన పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ సుదార్ సింగ్ సందర్శించారు. అప్పుడే పుట్టిన చిన్నారుల నుండి ఐదు సంవత్సరాల వారందరికి పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూళించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అప్పుడే పుట్టిన చిన్నారుల నుండి ఐదు సంవత్సరాల వయసు ఉన్న వారికి పోలియో చుక్కల మందు పంపిణీ చేపట్టింది. దీనిలో భాగంగా చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చేపట్టిన కార్యక్రమాన్ని జిల్లా అధికారి సందర్శించి ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. ఇందులో భాగంగా మిగతా రెండు రోజులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు ఇంటింటి సందర్శన చేపట్టనున్నారు. తప్పిపోయిన ప్రతి చిన్నారిని గుర్తించి పోలియో చుక్కలు వేయించాలన్నారు. అలాగే హై రిస్క్ ప్రాంతాలైన కేంద్రాలను సందర్శించి పోలియో చుక్కలను వేయించారు. కాగా మండలంలో 2239 పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి సరోజ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, స్టాఫ్ నర్సు స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# బాపునగర్‌లో పూరిల్లు దగ్ధం

చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్గమైన సంఘటన మండలంలోని బాపునగర్ గ్రామంలో శనివారం రాత్రి నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులు దప్పు హనుమంతు రోజు మాదిరిగానే కుటుంబ సభ్యులంతా భోజనం చేసి పడుకున్నారన్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి ప్రమాధవశాత్తు విద్యుత్‌షాట్ సర్క్యూట్‌తో మంటలు ఏర్పడ్డాయన్నారు. ఈ మంటల్లో పూరిల్లు పూర్తిగా కాలిపోయిందన్నారు. కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగలగా సర్వం మంటల్లో కాలిబూడిదయ్యాయన్నారు. దీంతో లక్షకు పైగా ఆస్తి నష్టం జరిగిందన్నారు. అప్రమత్తమై ఆర్పినప్పటికి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కాగా ఈ ప్రమాదంలో ఇల్లుకోల్పోయిన బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సేవ రత్న జాతీయ అవార్డు అందుకున్న రేగులగూడెం మాజీ సర్పంచ్ నవీన్ కుమార్

కాటారం, మార్చి 3, ప్రభాతవార్త



సుందరయ్య విజ్ఞాప కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, సీనీ డైరెక్టర్ ప్రేమ్‌రాజ్ ఆధ్వర్యంలో 7వ సేవ రత్న జాతీయ అవార్డును దేవరాంపల్లి గ్రామానికి చెందిన రేగులగూడెం మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్ కుమార్ అందుకున్నారు. తనకు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందం వ్యక్తం చేస్తున్నారు.

# పాపయ్యపేట రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తు పనులు

చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్య పేట రహదారికి ఆదివారం తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ రహదారి గుంతలమయంలో ప్రమాదకరంగా మారిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ప్రయాణికుల సౌకర్యార్థం అమృతండాకు చెందిన బోడ భీమ్‌సింగ్‌నాయక్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తిమ్మరాయినిపహాడ్ గ్రామ సమీపంలోని కోల్లఫారం వద్ద పాడైన రోడ్డుకు జేసిబి సహాయంతో మరమ్మత్తు పనులు చేయించారు. బీమ్‌సింగ్‌నాయక్ ముందుకు వచ్చి పనులు చేయించడం వల్ల పలువురు అభినందించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత మరమ్మత్తు నిర్మాణ పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# జోరుగా ఇసుక దందా...

**-వాగుల నుంచి అక్రమంగా తరలిపోతున్న ఇసుక**

**-నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు**

**-డంప్ చేసి మరి విక్రయాలు**



పరకాల-ప్రభాతవార్త:

పరకాల చలివాగు ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా రాత్రి,పగలు తేడా లేకుండా కొద్ది రోజులుగా జోరుగా సాగుతుంది.గతంలో కురిసిన భారీ వర్షాలకు చలివాగులోకి ఉధృతంగా వరద నీరు రావడంతో పరివాహక ప్రాంతాల మాదిరిగా ఇసుక మేటలు వేసింది.దీంతో ఇసుకాసురులు రెచ్చిపోయారు.అదును చూసి తమకు ఇష్టం వచ్చినట్లుగా దోచుకుంటున్నారు.రాత్రి,పగలు తేడా లేకుండా అక్రమంగా విక్రయాలకు పాల్పడుతున్నారు.చలివాగు పరివాహక ప్రాంతం దమ్మక్కపేట శివారు ప్రాంతాల్లో ఇసుకను అక్రమంగా పట్టణంతో పాటు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఒక్క ట్రిప్పునకు రూ.3వేల నుండి 4వేల వరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు.తమ వ్యాపారాలను మూడు పూలు,ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. మరికొందరు ఇసుకను డంప్ చేసుకుని యదేచ్ఛగా విక్రయాలు జరుపుతున్నారు.ఒకవైపు చలివాగు పరివాహక ప్రాంత రైతులు ఇసుక తరలింపు ఆపాలని ప్రజలు కోరుతున్నారు.దానిని పెడచెవిన పెట్టి వారి దందా వారు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పరకాల పట్టణ ప్రధాన రోడ్లలో ప్రయాణం చేయాలంటే అంతా బెదురే

పరకాల-ప్రభాతవార్త:



ప్రధాన రోడ్డులన్నీ కూడా వాహనదారుల అనవసర పార్కింగ్ వల్ల వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారు.జయా థీయేటర్ రోడ్డులో ఇలా అయితే ఎలా ప్రయాణం చేయాలి రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలను పార్కు చేస్తే కలుగుతున్న ఇబ్బందులు ఎవరూ పట్టించుకోకపోతే ఎలా బాధ్యత రహితంగా వాహనాలను రోడ్డుపై ఉంచితే ఎంతవరకు సమంజసం ఈ దారుణ పరిస్థితులను ఎప్పటికప్పుడు సరి చేయాల్సిన పోలీస్ సిబ్బంది ఏం చేస్తున్నారు.ప్రధాన కూడలి మొదలుకొని అన్ని రోడ్లు ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలను ఆపుతున్నారు.ఆపిన ప్రదేశంలోనే వాహనాలను గంటల గంటలు ఉంచడం వలన ఎక్కడిక వెళ్లినా పట్టణ పరిధిలో ట్రాఫిక్ జామ్‌లే అవుతున్నాయి.ప్రయాణ ప్రాంగణం పరిసర ప్రాంతాలలో అయితే సమస్య చెప్పవలసినవి కాదు హుజురాబాద్ రోడ్డులోని బస్టాండ్ కాంప్లెక్స్ ముందు విపరీతమైన ట్రాఫిక్ జామ్ జరుగుతుంది.మార్కెట్ రోడ్డులో విపరీతమైన ట్రాఫీక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో కొన్ని బస్సులు ఎగ్జిట్ నుండి బయటికి రాకుండా ఎంట్రీలో నుండి బయటికి వస్తున్నాయి.ప్రధాన రోడ్డుపైన బస్సులను ఆపుతున్నారు.ప్రధాన కూటలిలో వేగంగా బస్సులను మలుపుతూ ఉంటే అందరుభయపడుతున్నారు.వీటన్నింటినీ పరిశీలన చేయాల్సిన అధికారులు మరింత వేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.ప్రమాదాలు ప్రతినిత్యం జరుగుతూనే ఉన్నాయి.మరణాలు జరుగుతున్నాయి.అధికారులు స్పందించండి సమస్యలకు పరిష్కారం చూపండి ద్విచక్ర వాహనదారులు వేడుకుంటున్న పరిస్థితి నెలకొంది.


## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో రాష్ట్ర రెడ్డి సంఘం నాయకులు పెంట పూర్తి దివాకర్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎంసిఆర్‌సి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మృతి గల కారణాలు తెలుసుకొని మృతుడి కుటుంఆన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం, మాజీ ఉపసర్పంచ్ కొలుగురి రాజు, మండల రెడ్డి సంఘం అధ్యక్షులు కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, ముల్కనూర సంఘం అధ్యక్షులు జాలి ప్రమోద్ రెడ్డి, సమ్మక్క సారలమ్మ జాతర డైరెక్టర్ గుడికందుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే ధ్యేయం

పరకాల, మార్చి 3, ప్రభాతవార్త



పోలియో రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా ప్రభుత్వాలు విశేషంగా కృషి చేస్తున్నాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో ఎమ్మెల్యే పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.చిన్నారులు పోలియో బారిన పడకుండా ఉండాలంటే తల్లిదండ్రులు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు.చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయవచ్చు అన్నారు.పోలియో చుక్కలు చంటిబిడ్డ రోగనిరోధక శక్తిని పెంచే సంజీవని అని తెలిపారు.5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

భద్రాచలం ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీల పట్ల సంబంధిత హెచ్‌ఎం, వార్డెన్ సబ్జెక్ట్ టీచర్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థినీలు ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా పరీక్షలు సక్రమంగా రాసేలా చూడాలని, పదవ తరగతి పరీక్షల స్టేట్ స్పెషల్ ఆఫీసర్, ట్రైకర్ జీఎం అయినా శంకర్‌రావు సంబంధిత హెచ్‌ఎంలకు ఆదేశించారు. ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి-1, గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినీల యొక్క హాజరు పట్టికలను, జిసిసికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం పదవ తరగతి విద్యార్థినీలతో ప్రీ ఫైనల్ ఎగ్జామ్ నడుస్తున్నందున పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీలు పరీక్షలు ఏ విధంగా రాస్తున్నది, విద్యార్థినీలను అడిగి తెలుసుకుని, పరీక్షలు అంటే మనసులో ఎటువంటి భయాందోళనలు పెట్టుకోవద్దని, క్రమం తప్పకుండా ప్రతిరోజు క్లాసులకు అటెండ్ అయి సబ్జెక్టుల పరంగా ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, సంబంధిత సబ్జెక్టు టీచర్లు విద్యార్థినీల యొక్క మానసిక స్థితి గతిని గమనించి ప్రతిరోజు వారికి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో ఆ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రాత్రి స్టడీ సమయంలో టీ, కాఫీలు అందించాలని ఆయన అన్నారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, వార్డెన్‌లతో పాటు సంబంధిత ఏటీడీవోలు, స్పెషల్ ఆఫీసర్‌లు అందరూ పదవ తరగతి పబ్లికన పరీక్షలు గిరిజన విద్యార్థులు బాగా రాసి అందరూ ఏ గ్రేడ్‌లో పాస్ అయ్యే విధంగా ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని ఆయన అన్నారు.




## వైస్ ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 3 ప్రభాతవార్త :



యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పుల్లా రమేష్‌కు ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్ మాట్లాడుతూ అధ్యాపకులందరి సహకారంతో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రతిష్టను నిలబెట్టడానికి ప్రయత్నిస్తానని తెలియచేశారు. తన పరిధి మేరకు విద్యార్థులకు మంచి బోధన అందించడానికి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనేక సామాజిక ఆర్థిక రాజకీయ అంశాలపై కళాశాలను ఒక చర్చావేదికగా మార్చడానికి తనవంతు సహకారం అందిస్తానని తెలియచేశారు.

## బీజేపీ శ్రేణుల్లో సంబరాలు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



బాణాసంచ పేల్చి బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరిపారు. ఆదివారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల బీజేపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పృధ్వీరాజ్ గౌడ్ హాజరై బాణాసంచి పేల్చి, అనంతరం వారు మాట్లాడుతూ.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కి జాతీయ బీజేపీ కార్యవర్గం రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో పోటీచేసుందుకు కరీంనగర్ ఎంపీ టికెట్ బండి సంజయ్‌కు ప్రకటించడంతో సంబరాలు జరుపుతున్నామని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు అంబిర్ కవిత, ఊస కోయిల, కిషన్, అయితే సాయి, తేజ, దొంగల వేణు, గుడెల్ల సదానందం, బైరి సదానందం తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం

**-98 శాతం పిల్లలకు పోలియో చుక్కలు**

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

భీమదేవరపల్లి మండల పరిధిలోని గ్రామాలలో పల్స్ పోలియో విజయవంతమైనట్టు వైద్యులు తెలిపారు. ఆదివారం ముల్కనూర్ వంగర పిహెచ్‌సిలా పరిధిలోని గ్రామాల్లో 44 పల్‌సన పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి 196 వైద్య ఆశా అంగన్వాడీ సిబ్బందితో పాటు ముల్కనూర్ పిహెచ్‌సి డాక్టర్ రాజేశ్వర్, వంగర పిహెచ్‌సి డాక్టర్ శ్రీనాథ్ పాల్గొనగా మండలంలోని ఐదు సంవత్సరాలలోపు 1792 పిల్లలు ఉండగా 1753 పిల్లలు పల్స్ పోలియో చుక్కలు వేసుకున్నట్లు డాక్టర్లు తెలిపారు.



# అగ్ని ప్రమాధంలో ఇల్లు దగ్ధం

### పూర్తిగా కాలిపోయిన ఇల్లు

### 2లక్షల ఆస్థి నష్టం

*మంగపేట మార్చి3, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని నర్సింహసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శనిగకుంటలో ఆదివారం అగ్ని ప్రమాధం జరిగింది. ఈప్రమాధంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో సామాన్లు కాలిపోవడంతో కట్టుబట్టలతో వారి కుటుంబం రోడ్డున పడ్డట్లైంది. గత సంవత్సరం ఈగ్రామంలో 35ఇల్లు కాలి బూడిదైన విషయం తెలిసిందే. ఇల్లు మొత్తం కాలి పోయిన తర్వాత ఏటూర్‌నాగారం నుండి ఫైరింజన్ వచ్చిందని గ్రామస్తులు తెలుపుతున్నారు.

వివరాల్లోకి వెళ్ళితే శనిగకుంట గ్రామానికి చెందిన పెద్దల దేవేందర్ మధ్యాహ్నం ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో విధ్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగడంతో వేడి వస్తుందని గమనించిన దేవేందర్ బయటకు వచ్చి చూడటంతో ఇల్లు పైకప్పు నుండి పొగలు, మంటలు రావడంతో ఇంట్లో ఉన్న వాళ్ళు బయటకు పరుగులు తీశారు. ఇంట్లో ఉన్న సామాన్లు, ధాన్యం, డబ్బులు, బట్టలు, అన్నీ కిలి బూడిదైనాయి. కుటుంబ సభ్యులు కన్నీరు



మున్నీరుగా విలపించారు. వారు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కల్ల ఎదుటే ఇల్లు కాలి బూడిదై పోవడంతో ఏమి చేయలేక నిత్సహాయంగా ఉన్నారు. దేవేందర్‌కి భార్యా రజిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏటూర్‌నాగారంలో ఫైరింజన్ ఉన్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఇల్లు మొత్తం కాలి బూడిదైన తర్వాత ఫైరింజన్ వచ్చిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాజుపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### మంత్రి చొరవతో మంజూరు

*మంగపేట మార్చి3, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని రాజుపేట ఎస్సీ కాలనీలో పంచాయితీ రాజ్, శిశు సక్షేమ శాఖా మంత్రి చొరవతో సీసీ రోడ్డు మంజూరు అయ్యింది. సింగిల్ విండో డైరెక్టర్ కోడెం బాలక్రిష్ణ, గ్రామ అధ్యక్షులు కోట్ర సమ్మయ్య ఆదివారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ములుగు జిల్లా అభివృద్ధి సీతక్కతోనే సాధ్యమని ఈసారి అధికారంలోకి వచ్చేది కాంగ్రేస్ ప్రభుత్వమే అని సీతక్క గెలిస్తేనే అభివృద్ధి సాధయమని ఎన్నికల సమయంలోనే చెప్పడం జరిగిందని గెలిచిన 3నెలల్లోనే మంగపేట మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని బాలక్రిష్ణ అన్నారు. సీతక్క మంత్రి కావడం మలుగు నియోజక వర్గానికి కలిసి వచ్చే అంశమని, ఇప్పటికే రాష్ర్టంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా షోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేందర్‌బాబు, బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రామిరెడ్డి, సింగిల విండో డైరెక్టర్ గంటా సునీత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లికొండ యాదగిరి, కిసాన్ కాంగ్రేస్



అధ్యక్షులు చౌళం వెంకటేశ్వర్లు, మండల సీనియర్‌నాయకులు తుమ్మల ముఖర్జి, బెనర్జీ, చందర్‌లపాటి శ్రీనావాసరావు, హన్మంతరావు, వీరరామ్‌రెడ్డి, గంగెర్ల నాగరాజు, కర్రి వెంకటేష్, జంగం దావీద్ తదితరులు పాల్గోన్నారు. గుగ్గిళ్ళ సునంధ, కర్రి పుల్లయ్యా, నరేష్, జంగం ఆదిత్య, జూపూడి సుబ్బారావు తదితరులు పాల్గోన్నారు.

# లంబాడీల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

### బిఎస్‌పి ములుగు నియోజకవర్గ ఇంచార్జ్జీ భూక్య జంపన్న

*ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :*

ప్రాచీన కాలం నుండి బ్రిటిష్ వారు భారతదేశాన్ని పరిపాలిస్తున్న రోజులలో వారికి రవాణ వ్యవస్థ కోసం బంజారాలు ఉపయోగిస్తున్న పశువులను ఉపయోగించుకునే వారు ఆ విధంగా బంజారుల సంస్కృతి సాంప్రదాయాలు అన్ని జాతులకు ఉపయోగపడుతాయని ఆ విధంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి వేడుకలు గత గురువారం ములుగు పట్టణంలో జరిగాయని బిఎస్‌పి ములుగు నియోజకవర్గ ఇంచార్జ్జీ భూక్య జంపన్న తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం శాఖాహారి కాబాట్టి బెల్లం, నెయ్యి, చక్కెరలతో దేవుళ్లకు



సమర్పించిన తరువాత తిరుగువారం నాడు మేరామ్మ యాడీ (జగదాంబ) కు మేకను బలిచ్చి నైవేద్యంగా ఆ తల్లికి సమర్పిస్తారని అన్నారు. ఆ విధంగా పాడి పశువులు దినదినాభివృద్ధి చెందాలని గ్రామాలలో, పట్టణాలలో నివసించే ప్రజలు అందరు బాగుండాలని ప్రతి ఒక్కరికి వారు కోరుకునే విధంగా ఆ స్థానంలో నిలవాలని ఈ మేరామ్మా యాడీ ప్రజలందరినీ చల్లంగా చూడాలని వేడుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పోరిక సునీల్, కోశాధికారి కుమార్ పాడియా, అసోసియేట్ ప్రసిడెంట్ అంగోతు రాజు, కుల పెద్దలు పోరిక మోహన్ లాల్, జరుపుల బాలు, అజ్మీర సొమ్ములు, పోరిక సర్వన్ కుమార్, పోరిక అనంతరాం, పోరిక కసన్ సింగ్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్, సర్దార్ సింగ్, హట్కర్ సమ్మయ్యా, పోరిక రఘు రాం తదితరులు పాల్గొన్నారు.

# ఓఎస్‌డి అశోక్ కుమార్‌ను కలిసిన గొల్లపల్లి

*ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :*

ములుగు ఓఎస్‌డి అశోక్ కుమార్ పదోన్నతిలో భాగంగా మంచిర్యాల డిసిపి గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి రాజ్యాంగ నిర్మాత డా. బాబా



సాహెచ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.

# ములుగు వార్త

## పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి

### జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం

*ఏటూర్‌నాగారం, మార్చి 3, ప్రభాతవార్త:*



పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం అన్నారు. జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక ఉర్ధూమీడియం పాఠశాలలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 నుండి 05 సంవత్సరాల లోపు పిల్లలందరికీ విధిగా తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది, పోలియో చుక్కలు వేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గీత, సూపర్ వైజర్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌కు సమగ్ర నివేధికలతో హాజరుకావాలి

### పీవో చిత్రా మిశ్రా

*ఏటూర్‌నాగారం, మార్చి 3, ప్రభాతవార్త:*



ఐటిడిఏ కార్యాలంయలో నేడు జరిగే గిరిజన దర్బార్ కార్యమ్రకానికి వివిధ శాఖల అధికారులు సమగ్ర నివేధికలతో హాజరు కావాలని నూతన పీవోగా బాధ్యతలు చేపట్టిన చిత్రా మిశ్రా (ఐఏఎస్) అన్నారు. ఈమె ఇటీవల నిజామ్‌బాద్ అడిషనల్ కలెక్టర్‌గా విధులు నిర్వహించి బధిలీపై ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా నియ మితులైయా య్రు.

## పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### నిండు ప్రాణానికి రెండు చుక్కలు

### 0నుండి5 సంవత్సరాల పిల్లలకు వేయించాలి

*పత్తిపల్లి ఎంపీటీసీ నూనావత్ మహేష్ నాయక్*

ములుగు, మార్చి 3, ప్రభాతవార్త : పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పత్తిపల్లి ఎంపీటీసీ నూనావత్ మహేష్ నాయక్ అన్నారు. ములుగు మండలం పత్తిపల్లి గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీటీసీ మహేష్ నాయక్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు ప్రాణానికి రెండు చుక్కలు చాలని, సున్నా నుండి 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. రెండవ రోజు, మూడవ రోజు వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం తిరుపతమ్మ, ఆశ వర్కర్లు సుజాత, సాంబలక్ష్మి, రమణ కాంత, సంతోష్, రాజేందర్, చంటి, సురేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

: మున్సిపల్ ఛైర్మన్ రాజు

చౌటుప్పల్, మార్చి 3 ప్రభాతవార్త

పోలియో రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమన్ని ఆదివారం స్థానిక కమ్యూనిటి హెల్త్ సెంటర్, స్థానిక ఆర్టీసి బస్టాండ్‌ల వద్ద దివీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోలియో చుక్కల పంపిణీ కార్య క్రమాన్ని సున్నా నుంచి ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని పోలియో రహిత సమాజ స్థాపన కోసం పాటు పడాలన్నారు. అదే విధంగా పోలియో చుక్కల పంపిణీ కేంద్రాన్ని దివీస్ యాజమాన్యం సహకారంతో వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. సోమ, మంగళవారాలు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు వేయనున్నారు. మొదటి రోజు మండల వ్యాప్తంగా 5746 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని నిర్ణయించుకోగా, 5614 మంది 97 శాతం పోలియో చుక్కలు వేయించడం జరిగిందని చౌటుప్పల్ పిహెచ్‌సి వైద్యాధికారి డా॥కాటం రాజు తెలిపారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్ బాబా షరీఫ్, డా॥సుమన్ కళ్యాణ్, ఎస్ఎంసి ఛైర్మన్ చింతల సాయిలు, హెచ్ఇఓ సత్యనారాయణ, ఇస్తారి, వైద్య సిబ్బంది శశికళ, జాన్సీ, సౌజన్య, పారిజాత, శ్రీనివాస్, ఉమారాణి, ప్రవీణ్‌రెడ్డి, గంగాధర్, ఆశా వర్కర్లు,



అంగన్‌వాడి టీచర్లు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..**

చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిసి మెంబర్ గోశిక కరుణాకర్, క్లబ్ అధ్య క్షులు కటకం ప్రశాంత్, ఉపాధ్యక్షులు అతహార్ పాషా, సభ్యులు కాంశెట్టి చంద్రశేఖర్, సత్యనారాయణ తదితరులున్నారు.

**దండుమల్కాపురంలో..**

మండలంలోని దండుమల్కాపురం గ్రామంలోని సబ్ సెంటర్‌లో పోలియో చుక్కల పంపిణీ కేంద్రాన్ని ఎంపిటిసి చిట్టెంపల్లి శ్రీనివాస్‌రావు ఆదివారం ప్రారంభించి పోలియో చుక్కలు వేశారు. ఈ కేంద్రాన్ని స్పెషల్ ఆఫీసర్ నాగరాజు సందర్శించగా, కార్యక్రమంలో ఎఎన్ఎం దేవిక, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

# 6572 మంది చిన్నారులకు పోలియో చుక్కలు

హాలియా, ప్రభాతవార్త. మార్చి 3:



పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి అనుముల మండలంలోని 7823 మంది చిన్నారులకు గాను 6572 మంది 0-5 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులకు 52 బూతులలో పోలియో చుక్కలను వేసినట్లు హాలియా పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణ తెలిపారు. ఉమ్మడి అనుముల మండలంలో 85 శాతంగా పల్స్ పోలియో నమోదు అయిందని, ఇంకా 15 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉందని మరో రెండు రోజులు కూడా ప్రతి ఇంటికి వచ్చి విచారణ చేసి పోలియో చుక్కలు వేస్తామని అవగాహనతో ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా పోలింగ్ బూతుల్లో కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, కిరాణ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు శ్రీనివాస్, కొండూరు వెంకటేశ్వర్లు, మంచుకొండ వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో మోతీలాల్, పీహెచ్ఎన్ లూత్రి మేరీ, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్లు సైదులు, దయాసాగర్, లకుపతి, జావిద్, ఎఎన్ఎమ్‌లు, ఆశావర్కర్లు , అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

చౌటుప్పల్, మార్చి 3 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం మసీదుగూడెం గ్రామ శివారులో జిర్కపల్లి-చిన్నకొండూరు రోడ్డులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మసీదూగూడెంకు చెందిన గోరెమియా(24) మండలంలోని ఎస్.లింగోటంలో రాయిపని చేస్తూ జీవనం సాగించేవాడు. రోజు మాదిరిగానే శనివారం పనులకు వెళ్లిన గోరెమియా సాయంత్రం ఇంటికి రావడం లేటు కావడంతో ఇంటి నుంచి భార్య ఫోన్ చేశారు. వస్తున్నాను అంటూ జవాబు ఇచ్చాడు. రాత్రి పొద్దు పోయేంత వరకు ఇంటికి రాలేదు. చిన్నకొండూరు దాటిన తర్వాత జిర్కపల్లి రోడ్డులో ఇటుకబట్టీల సమీపంలోకి రాగానే ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వస్తున్న మృతుడు రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ పొలంలో పడిపోయాడు. బైక్ పొలం గట్టు పక్కన పడిపోయింది. ప్రమాద సమయం తర్వాత అటుగా వెల్తున్న జిర్కపల్లికి చెందిన ఓ వ్యక్తికి రోడ్డులో పడిపోయిన సెల్‌ఫోన్ లభించడంతో అతడు ఫోన్ తీసుకుని ఇంటికి వెళ్లాడు. మృతుడు రాత్రి అయినా ఎంతకు ఇంటికి రాకపోవడంతో వరుసగా ఫోన్





చేస్తే స్పందన లేకపోయింది. రోడ్డులో పడిపోయిన ఫోన్ సైలెంట్‌లోకి వెళ్లింది. ఆదివారం ఉదయం మృతుడి ఫోన్‌కు కుటుంబ సభ్యులు మరోసారి ఫోన్ చేయగా సెల్‌ఫోన్ ఇటుకబట్టీల సమీపంలో తనకు దొరికిందని తెలిపారు. వెంటనే అక్కడికి వెళ్లి చేసే సరికి పొలంలో గాయాలతో పడిపోయి మృతి చెంది ఉన్నాడని తెలిపారు. తలకు, చేతులకు బలమైన గాయాలు కావడం, తల పూర్తిగా మట్టిలో కూరుకుపోవడంతో ప్రమాద స్థలంలోనే మృతి చెంది ఉన్నాడు. కాగా మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా, భార్య ప్రస్తుతం నిండు గర్భిణీ కావడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు. ఈ మేరకు మృతుడి తండ్రి గాలిబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు.

# గుర్రంపోడ్ గ్రామశాఖ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా రావుల సైదులు ఎన్నిక

గుర్రంపోడ్, మార్చి 03, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ గ్రామశాఖ కల్లుగీత అధ్యక్షులుగా రావుల సైదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు ఐతగోని వెంకటేష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి దశరథ అధ్యక్షతన గుర్రంపోడ్ గ్రామశాఖ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు రావుల సైదులు గౌడ్ (పుల్లయ్య) ఉపాధ్యక్షులుగా వద్దగోని సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వద్దగోని రాంబాబు గౌడ్, సభ్యులుగా రావుల శంకరయ్య, చామకూరి సత్తయ్య, సూర్య నరసింహ, చలమల్ల మనోహర్, రావుల యాదమ్మ, పందుల మూరాంతకాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

# పేరూరు శివాయల ఛైర్మన్‌గా కొండారెడ్డి

- నేడు ప్రమాణస్వీకారం

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 3:**



అనుముల మండలం పేరూరు గ్రామం లోని శ్రీస్వయంభూ సోమేశ్వరాస్వామి ఆలయం నూతన ఛైర్మన్‌గా మదారి గూడెం గ్రామానికి చెందిన రిక్కల కొండారెడ్డిని నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రిక్కల కొండారెడ్డి ఛైర్మన్‌గా, ధర్మకర్తలుగా జెన్నబోయిన శ్రీనయ్య, దుండిగల పెదనర్సింహా, యడవల్లి సునీత, జానపాటి వెంకన్న, కొండోజు సైదాచారి, అంగోతు పాండునాయక్, రాకేష్‌శర్మలను నియమిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటనారాయణ తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు పాలక మండలి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి, టీపీసీసీ సెక్రటరీ కర్నాటి లింగారెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త చిట్టిపోలు యాదగిరి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. ఈసందర్భంగా నూతన ఛైర్మన్ రిక్కల కొండారెడ్డి మాట్లాడుతూ మార్చి 8 నుంచి 10వ తేదీ వరకు 3 రోజుల పాటున శ్రీస్వయంభూ సోమేశ్వరస్వామి దేవస్థాన మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఈఉత్సవాలలో కోలాట పోటీలు, మహా అన్నదానం, ఆర్కెస్ట్రా , కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణకు ఐఐహెచ్‌టి సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వ విజయం

: పిల్లలమర్రి శ్రీనివాస్




**చౌటుప్పల్, మార్చి 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూం టెక్నాలజీ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డి, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులకు కాంగ్రెస పార్టీ సీనియర్ నాయకులు, డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చేనేత రంగం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి మరోసారి చాటుకుందన్నారు. గత తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేనేత రంగానికి ఒరిగిందేమి లేదన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి చేనేతలు అండగా ఉంటూ చేనేత రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సమావేశంలో తడక కిరణ్‌కుమార్, గుర్రం వెంకటేశం, గోశిక రవీందర్ తదితరులున్నారు.

# టిజిటి హిందీ విభాగంలో నాలుగో ర్యాంక్ సాధించిన షేక్ ఫర్జానా

గుర్రంపోడ్, మార్చి 03, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల నడికుడ గ్రామం వ్యవసాయ కుటుంబానికి చెందిన షేక్ ఫర్జానా ఇంటర్ వరకు చదివించి వాళ్ళ నాన్నగారు పెళ్ళి చేశారు. ఆ తర్వాత తన భర్త అబ్దుల్ రహీం ఆమెకు చదువుపై ఆసక్తి ఉన్నదని తెలుసుకొని ప్రోత్సహించడం ద్వారా డిగ్రీ హెచ్‌పిటిఎంసిపి చదివించారు. మొదట నవోదయ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా చేరి ఆ తర్వాత మోడల్ స్కూల్ గెస్ట్ టీచర్‌గా విధులు నిర్వహిస్తూ గురుకుల పరీక్ష కోసం కష్టపడి చదువుకొని నల్లగొండ జిల్లాలో టిజిటి హిందీ విభాగంలో జిల్లా నాల్గవ ర్యాంకు సాధించడం ద్వారా హర్షం వ్యక్తం చేశారు.

# కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలి

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, మార్చి 3, ప్రభాతవార్త

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ, పరకాల, నడికూడ, ఆత్మకూర్, దామెర మండ లాల కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన మెజార్టీ ఓట్ల కంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పరకాల నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ తీసుకొని రావడానికి ప్రతి కార్యకర్త గ్రామ వార్డు బూతు స్థాయిలో కష్టపడి పని చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయహస్తం ఆరు గ్యారంటీల హామీల అమలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఇప్పటికే 6 గ్యారంటీలలో నాలుగు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ప్రజాధరణ మరింత పెరిగి



పోయిందని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయమని బిజెపి ఉనికి కోసం తాపత్రయ పడు తుందని బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కాంగ్రెస్‌కు పోటీనే కాదని గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన ఫలితాల కంటే ఎక్కువగా పరకాల నియోజకవర్గం నుండి కనీసం 20వేలకు పైగా మెజార్టీ ఇచ్చేందుకు నాయకులు భేషజాలు వీడి అందరినీ కలుపుకుపోయి గ్రామ వార్డు బూత్ స్థాయిలో పూర్తి సమయం కేటాయించి పనిచేయాలని ప్రకాష్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్న నాయకుల కర్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు ముం దుకు వస్తున్నారని నిజాయితీగల నాయ కులను కాంగ్రెస్ పార్టీలో బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలి

## -చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే మురళినాయక్, ఎమ్మెల్సీ

మహబూబాబాద్,మార్చి3,ప్రభాతవార్త

పోలియో నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అంబరీష ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుతో కలసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ సున్నా నుండి ఐదు సంవత్స రాలలోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తద్వారా జిల్లాలో 100శాతం పోలియో నిర్మూలన చేయవచ్చన్నారు. అనంతరం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి అంబరీష మాట్లాడుతూ జిల్లాలో 62071మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. హైరిస్క్ ప్రాంతాలలో ఉన్న



పిల్లలను గుర్తించి బూత్‌లెవల్లో చుక్కలు మందులు వేయించడం జరుగుతుందని, ఈ రోజు వేయని వారికి రేపు, మరుసటి రోజు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ సుధీర్‌రెడ్డి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, పురుషోత్తం, గీత, శ్రీనివాస్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేట కళాశాల అభివృద్ధిలో భాగంగా కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు, ప్రహరీ గోడ నిర్మాణం కొరకు మరియు కళాశాల భవనం మరమత్తుల కొరకు కాన్స్టిట్యూఎన్సీ అభివృద్ధి నిధుల నుండి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి 30లక్షల నిధులు మంజూరు చేశారు. ఆ నిధుల మంజూరు ప్రొసిడింగ్స్ కాపీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్‌కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కొరకు మరియు విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కొరకు తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలిపారు మరియు కళాశాలలో మరిన్ని సదుపాయాలు క్రమంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్ల నవీన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కళాశాలకు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్య వాదాలు తెలిపారు. కళాశాల అటానమస్ హోదా పొంది మొదటి సెమిస్టర్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించామని ఎమ్మెల్యేకి తెలుపుతూ శనివారం కాకతీయ యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లం రెడ్డి పరీక్షా ఫలితాలు విడుదల చేశారని తెలిపారు మరియు వివిధ కోర్సులలో విద్యార్థిని విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణత శాతాన్ని వివరించారు. బిఎస్సీ(లైఫ్ సైన్స్ స్)లో 81శాతం, బీఎస్సీ (ఫిజికల్ సైన్స్ స్)లో 79శాతం, బికామ్(కంప్యూటర్ అప్లికేషన్)లో 52శాతం మరియు బిఏలో 50శాతం ఉత్తీర్ణత సాధించినట్లు



తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మామిడాల శైలజ రచించిన అంతర్లీనం కవిత సంపుటిని ఆవిష్కరించారు మరియు అధ్యాపక వృత్తితో పాటు రచన రంగంలో రాణిస్తున్న శైలజను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీనాథ్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఐ.శివనాగశ్రీను, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ బి.రమేష్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి పి త్యాగయ్య, అకాడమిక్ కో ఆర్డినేటర్ యం.నరేందర్, యల్ సత్యనారాయణ, డాక్టర్ బి విష్ణు కుమార్, డాక్టర్ లకర్ సింగ్, డాక్టర్ ప్రసూన, డాక్టర్ టి సుమతి, యం.శైలజ, డాక్టర్ ఆర్ కుమారస్వామి, అడ్మినిస్ట్రేటివ్ యన్ స్వరూప రాణి, షహీన సుల్నాఆ, పి వీరన్న, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త-బాలసముద్రం:

హన్మకొండ 51వ డివిజన్ బికే రెడ్డి కాలనీలో ఆదివారం సిసి రోడ్ల నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. వాటర్ ట్యాంక్ నుండి బికే రెడ్డి కాలనీ రోడ్డు నిర్మాణానికి 40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకు ఆదివారం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంటేస్టేడ్ కార్పొరేటర్లు నాయిని లక్ష్మారెడ్డి, తౌటి రెడ్డి రవీందర్ రెడ్డి, వినయ్ రెడ్డి, మానుపాటి శ్రీనివాస్, జాఫర్, అఫ్జల్, పాపిరెడ్డి, సంపత్, రవీందర్ రెడ్డి, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# 0 నుండి 5 సంవత్సరాల వయస్సు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

## డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య

ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :



0 నుండి 5 వయస్సు ఉన్న పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని డిఎం అండ్‌హెచ్‌ఓ డా. అల్లం అప్పయ్య అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం మేరకు డా. అప్పయ్య ఆధ్వర్యంలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డా. అప్పయ్య చిన్నారులకు చుక్కల మందు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటుక బట్టీలు, గోదావరి పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న కార్మికులు, ఇతర పర్యాటకులు నివసిస్తున్న కార్మికులు, ఇతర పర్యాటకులు నివసించే ప్రాంతాలలో మొబైల్ టీంలు ద్వారా అక్కడికి వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా బస్టాండ్‌ల వద్ద కూడా ట్రసీట్, బూతులను ఏర్పాటు చేసి బస్సులలో ప్రయాణం చేస్తున్న పిల్లలకు సైతం చుక్కల మందు వేస్తారని తెలిపారు. సోమ, మంగళ వారాల్లో కూడా సిబ్బంది చుక్కల మందు వేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యూత్ క్లబ్‌లు పాల్గొని విజయవంతం చేయాలని డా. అప్పయ్య కోరారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, మార్చి 3, ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటు అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలలో భాగ మైన గృహజ్యోతి పథకం అమలు ప్రక్రి యకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తెలుపు రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకం కేవలం గృహ విద్యుత్ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ తక్కళ్లపల్లి స్వర్ణలత, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజ అభివృద్ధి

నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త

విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట మండలం లక్నెపల్లిలో శ్రీగురుకులం విద్యాలయం ఆవరణంలో గీతాంజలి డీజీ స్కూల్ వార్షిక దినోత్సవం వేడుకలను రెండో రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావుతో కలిసి నర్సంపేట ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ నేటి బాల బాలి కలు రేపటి భావితరాల నిర్మాతలని, ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహద పడుతారన్నారు. విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చుని, చిన్ననాటి నుండి సరైన లక్ష్యాన్ని ఎంచుకొని ప్రయణించాలన్నారు. అనం తరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, శ్రీగురుకుల విద్యాసంస్థ చైర్మన్ మోతె సమ్మిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఒర్సు తిరుపతి పాల్గొన్నారు.



# ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియోచుక్కలు వేయించి రక్షణ కల్పించాలి

**-అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :*

0-5సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రతీ ఒక్కరికి కూడా రెండు పోలియోచుక్కలు వేయించి వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునతో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఆదివారం పల్స్‌పోలియో కార్య క్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 5సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రతీ ఒక్కరికి కూడా రెండు పోలియోచుక్కలు వేయించి వారి



ప్రాణాలకు రక్షణ కల్పించాలని, ఆ రెండు చుక్కలు వారి నిండు జీవితానికి ఎంతో దోహద పడుతాయని సూచించారు. అనం తరం ఉత్తమ సేవలు అందించిన ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లను వారు సన్మాని ంచారు. జనగామ పట్టణం లోని అన్ని వార్డుల్లో, రైల్వేస్టేషన్, బస్టాండ్ ప్రాంతాలలో, మండలంలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వ హించారు. అన్ని గ్రామాల్లో, సబ్ సెంటర్లలో, బస్టాండ్‌ల వద్ద, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ముఖ్య మైన కూడళ్లలో పోలియో కేంద్రా లను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ఐదేళ్ల లోపు చిన్నారులకు కేంద్రాల సిబ్బంది పోలియోచుక్కలు వేసి వారి వివరాలను నమోదు చేసుకున్నారు. కార్య క్రమంలో ఏఎన్ఎంలు, ఆర్‌పీలు, ఆశా వర్కర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*నల్లబెల్లి, మార్చి 3, ప్రభాతవార్త*

పేద ప్రజల సంపూర్ణ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బజ్జుతండా గ్రామంలో ఆదివారం నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలలో ఒకటైనా నిరుపేదలు వాడుకునే రెండు వందల యూనిట్ల కరెంటు బిల్లు మాఫీ చేయడం శుభపరిణామమని, అది ఈ నెల నుండే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేయడం గొప్పవిషయమన్నారు. పేద ప్రజలకు నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దాని కోసం నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ కర్తవ్యమన్నారు. విద్యుత్ సమస్యలు లేకుండా అత్యాధునిక ప్రమాణాలతో తయారు చేసిన యంత్రాలను ప్రజాప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్‌ను కొనసాగించడం మనందరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబం సంతోషంగా జీవించడమే మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కోడలు



తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మదని ఆయన గుర్తు చేశారు. అనంతరం బజ్జుతండా గ్రామస్తులతో నేరుగా మాట్లాడిన దొంతి ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు వర్కింగ్ ప్రెసిడెంట్లు డివిజన్ స్థాయి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20నుంచి ఎస్‌డీఎల్‌సీఈ సైన్స్‌కోర్సుల పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 3 ప్రభాతవార్త :*

కేయూ దూరవిద్యకేంద్రం అందిస్తున్న ఎమ్మెస్సీ మొదటి ఏడాది బాటనీ, కెమిస్ట్రీ, జువాలజీ, ఫిజిక్స్ పరీక్షలు ఈనెల 20నుంచి నిర్వహిస్తామని కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.శ్రీరామోజు నరసింహాచారి, ఎస్‌డీఎల్‌సీఈ డైరెక్టర్ ప్రొ.వల్లూరి రామచంద్రం, కేయూ అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ నరేందర్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 20, 22, 26,28తేదీల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతాయని తెలిపారు. కేయూ క్యాంపస్‌లోని బీఈడీ కళాశాలలో పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివరాలకు దూరవిద్య కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

## సంరక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్

**ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు**

**డైరెక్టర్ డాక్టర్ పోలా నటరాజ్**

*పోచమ్మ మైదాన్, మార్చి 03, ప్రభాతవార్త*




సంరక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని క్రిస్టియన్ కాలనీతో పాటు పలు చోట్ల ఉచిత డయాబెటిక్ (మధుమేహ) స్క్రీనింగ్ క్యాంపులు కొనసాగతున్నాయి. ఈ ఉచిత వైద్య శిబిరాలను గ్రేటర్ వరంగల్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ పోలా నటరాజ్ కోరారు. వివరాలకు సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిని కింద తెలిపిన ఫోను నెంబర్లలో సంప్ర దించాలని సూచించారు. 7997977700/44/42/68 సంరక్ష హాస్పిటల్ వారిచే వరంగల్‌లో 21 చోట్ల వేరే వేరు తేదీల్లో ఉచిత డయాబెటిక్ (మధుమేహ) స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉచిత డయా బెటిక్ క్యాంపులలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దిడ్డి శ్రవణ్ కుమార్, డైరెక్టర్ పోలా నటరాజ్, డాక్టర్ వి.మోహన్‌రావు పాల్గొని వైద్య సేవలు అందిం చారు. ఈ కార్యక్రమంలో కళ్యాణపు సురేష్, స్థానిక కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కె.రాజేందర్, గుండా సుద ర్శన్, పి.ఆర్ సాల్మన్, జాషువా తదితరులు పాల్గొని వైద్యశిబిరంలో సేవ లందించారు.

# ఓరుగల్లు విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పడమే ఇండస్ ఫౌండేషన్ లక్ష్యం

**-ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు**

**- మహాశివరానరతి ఆధ్యాత్మిక సంస్కృతిక సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ**

**-ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్‌రెడ్డి**

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 3 ప్రభాతవార్త :*

ఓరుగల్లు శివతత్వానికి ఆధ్యాత్మికతకు పెట్టింది పేరని, మన ఓరుగల్లు విశిష్ఠతను ప్రపంచానికి చాటిచెప్పడమే ఇండస్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్‌లోని గ్రాండ్ గాయత్రి హోటల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇండస్ ఫౌండేషన్ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగు రాకేష్‌రెడ్డి ఆవిష్కరించారు. మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలు ప్రతీ ఒక్కరు పాల్గొని భక్తిభావంతో శివుడి అనుగ్రహాన్ని పొందాలని రాకేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నిర్వహించినట్లుగానే ఈ ఏడాది ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలోని హయగ్రీవచారి మదానంలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈకార్యక్రమానికి భక్తిశ్రద్ధలతో ప్రతీ ఒక్కరు పాల్గొని ఆ మహాశివునికి పూజాతి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. శివత త్వానికి నిలయమైన మన ఓరుగల్లులో ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఆ పరమశివుడి అనుగ్రహం, అమ్మవారి ఆశీస్సులు తోడై విజయవంతమవుతు వస్తుందన్నారు. ఈ వేదిక ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనంతో ఎందరోమట్టిలోని మాణిక్యాలను



ప్రపంచానికి పరిచయం చేస్తుందని, ప్రతియేటా ఓరుగల్లు ఔన్నత్యానికి ప్రపంచానికి చాటిచెప్పే ప్రయత్నం చేస్తూ ఓరుగల్లుకు పూర్వ వైభవం తీసుకవచ్చేలా ప్రయత్నాలు చేస్తున్న విశిష్ట వ్యక్తులకు కాకతీయ పురస్కారం ఇచ్చి ప్రోత్సహిస్తు గౌరవించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనంలో శివపార్వతీ కళ్యాణం, బ్రహ్మశ్రీ గంగాధర శాస్త్రీ, శ్రీ రాధా మనోహర్‌దాస్ ప్రవచనం, సప్తహారతి, పేరని శివతాండవంతోపాటు ప్రముఖ సినీ సంగీత దర్శకులు, గాయకులు వందేమాతరం శ్రీనివాస్, చరణ్ అర్జున్ వివిధ సినీ, జానపద కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల ఆటపాటలు, నృత్యకళా ప్రదర్శనలు ఉంటాయని, ఇటీవలే తెలుగు ప్రజలకు గొప్ప చిత్రాన్ని అందించిన హనుమాన్ చిత్ర బృందానికి ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు.ప్రతియేటా విజయవంతం చేసినట్టే ఈ ఏడాది కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పీ నగర అధ్యక్షులు బొమ్మనాగరాజు, రెండవ విడిజన్ కార్పోరేటర్ రవినాయక్, శివరాత్రి కోఆర్డినేటర్ కత్తుల అభిషేక్, దీపక్, సుకాంత్, వేలేరు ఎంపీటీసీ భూపతిరాజు, వరంగల్‌కు చెందిన అమరేశ్, కొత్తపల్లి రాజేష్, కూచన క్రాంతి, మండల సురేష్, యశ్వంత్, లక్ష్మణ్, సతీష్, గణేష్, నాగరాజు పాల్గొన్నారు.

## విజయవంతంగా పల్స్ పోలియో చుక్కలు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండలంలోని వివిధ గ్రామాలలో ఐదు సంవత్సరాలలోపు చిన్న పిల్లలకు ముందు జాగ్రత్తగా పిల్లలకు అంగవైకల్యం రాకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలియో చుక్కలు వేసారు. మండల కేంద్రంలో ఎంపీపీ మేకల స్వప్న, ఫక్షరం అధ్యక్షులు కడారి రాజు, ప్రభుత్వ వైద్యాధికారి ఎండి.హైమద్, సిహెచ్ఓ అరవింద్ రమేష్, ఏఎన్ఎంలు తదితరులు పిల్లలకు పోలియో చుక్కలు వేసారు.

## కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటా

*కేసముద్రంరూరల్, మార్చి 3, ప్రభాతవార్త*

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు మాత్రమే కనిపిస్తున్నాయని అన్నారు. బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వలేదని అందుకు ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ప్రజల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిల్లో ఇప్పటికే నాలుగు అమలు చేశామని మిగిలిన రెండు త్వరలోనే అమలు చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవానికి అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, బండారు దయాకర్, సాంబయ్య, పిసిసి సభ్యులు దస్రునాయక్, బండారు వెంకన్న, మహేందర్‌రెడ్డి, మురళి, వెంకన్న, నూకల వెంకటేశ్వర్లు, రవీందర్, విజేందర్; రమేష్, సారంగం, పరిపూర్ణచారి, రమేష్, సుధాకర్, వసంత్‌రావు, నాగరాజు, సుమన్, నరేష్, కుమార్, వీరన్న, యాకుబ్, మధు, రాకేష్, వెంకన్న, రాములు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలియో కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే

*పాలకుర్తి, మార్చి3 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో నిండు జీవితానికి రెండుచుక్కలు పోలియో కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 0-5సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియోచుక్కలు వేయించాలని, వారి నిండు ప్రాణాలకు రక్షణ కల్పించాలని పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు. పోలియోచుక్కల కార్యక్రమం వందశాతం నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార్‌స్వామిగౌడ్, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగన్న, పీసీసీ



మాజీసభ్యులు గంగుకృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి బైరుభార్గవ్, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగంకుమార్, మాజీ ఎంపీపీ గడ్డం యాకస్వామి, గాదెపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

## పల్స్‌పోలియో సిబ్బందికి ఆహారం వితరణ

*జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :*



రాష్ట్ర వ్యాప్తంగా పల్స్‌పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదివారం నిర్వాహకులకు మధ్యాహ్న భోజనంగా పులిహోరను ఆబాద్ క్లబ్ ఆధ్వర్యంలో 160మందికి వితరణ చేయడం జరిగిందని సభ్యులు తెలిపారు. జిల్లాకేంద్రంలోని జనగామ పట్టనంలోని అన్ని పోలియో కేంద్రాలవద్ద ఉన్న వారికి ఆహారం అందచేయడం జరిగిందని, నిర్వాహకులకు కావాల్సిన పులిహోర ప్యాకెట్లను ఆబాద్‌క్లబ్ సభ్యుడు అక్షయ హోటల్ యజమాని సౌజన్యంతో ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు తెలియచేశారు. ఈకార్యక్రమంలో పాల్గొని సేవ చేసిన మధు, ప్రవీణ్, సురేష్, సతీష్, ఆరోగ్యశాఖ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## రామిని హరీష్ జన్మదినం సందర్భంగా మహా అన్నదానం

*జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :*



అంబేద్కర్ సేవాసమితి గౌరవ అధ్యక్షులు రామిని హరీష్ జన్మదినం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లిగారి రాజు ఆధ్వర్యంలో ఆదివారం జనగామ రైల్వేస్టేషన్ వద్ద నిరాశ్రయులకు, అనాథలకు దాదాపు 200మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామిని హరీష్ తన జన్మదిన సందర్భంగా జనగామ పట్టణంలోని అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కరోన కష్టకాలంలో ప్రజలకు ఉచిత ఆంబులెన్స్ సేవలు అందించి ఇప్పుడు దాదాపు రెండుసంవత్సరాలుగా ప్రస్తుతానికి ఫ్రీజర్ బాక్స్ సేవలు అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హరీష్ జన్మదినం సందర్భంగా మహా అన్నదానం నిర్వహించిన అంబేద్కర్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లిగారి రాజు మాట్లాడుతూ రామిని హరీష్ మరెన్నో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజల కష్టకాలంలో ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాడిశెట్టి సంతోష్, తమ్మిశెట్టి నాగరాజు, పసునూరి రాజేష్, కొత్తపల్లి సుధాకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## శివరాత్రి పండుగ ప్రత్యేకతపై త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

*రఘునాథపల్లి, మార్చి3 ప్రభాతవార్త :*



శివరాత్రి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత ఆదికర్త రచించిన భగవద్గీత ఆదివారం కోమల గోవర్ధనగిరిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి భగవద్గీతను పరిచయం చేస్తూ ఆధ్యాత్మికతను అవగాహన కల్పిస్తూ సృష్టిలో ప్రతీ మనిషికి భగవద్గీత జ్ఞానం తప్పనిసరిగా తెలుసుకోవాలని కోరారు. అప్పుడే మానవ జీవితానికి అర్థం ఏర్పడి కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం ఆచరించి పరమాత్మ లోనికి ఐక్యమైపోయే విధానం తెలుస్తుందన్నారు. పూర్వం మనదేశం ప్రపంచానికి అంతటికి జ్ఞానం పంచిన హిందూ దేశం అన్నారు. అంత గొప్ప హిందూ దేశంలో ఉన్న మనం భగవద్గీతను ప్రతీ ఒక్కరి ఇంటిలో ఉండాలని త్రైత జ్ఞానులు ప్రచారం చేస్తూ గ్రామగ్రామాలకు తెలియచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదిక భువనగిరి కమిటీ, జనగామ కమిటీ, చేర్యాల కమిటీ, తొర్రూరు కమిటీ, మహబూబాబాద్ కమిటీల సభ్యులు, పంచాక్షరీ, శంకర్, రామరాజు, సాయిరాజ్, అశోక్, ఉపేందరన, కోటి,రాము, రామకృష్ణ, యశ్వంత్, వీరాస్వామి, కృష్ణ, రాజలింగం, ఈశ్వర్, చిన్మయిదొర, పార్థివతేజ్, రజిత, విజయలలిత, సుమలత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*బచ్చన్నపేట, మార్చి3 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని బచ్చన్నపేటలో ఆదివారం అఖిలభారత యాదవసంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం నాయకులు ఆవిష్కరించారు. జిల్లా కమిటీ ఆదేశాల మేరకు క్యాలెండర్‌ను మండల అధ్యక్షులు మార్క సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో సభ్యులంతా సంఘం బలోపేతంకు సహకారం అందించాలని కోరారు. ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కరించుకునే వీలు ఉంటుందన్నారు. సంఘం నాయకులు నక్కసిద్దులు, పెద్దటి శ్రీనివాస్‌యాదవ్, చెరుకు శ్రీనివాస్, మార్క భిక్షపతి, శైలేద్రి నరేష్, మార్క సిద్దయ్య, పెద్దటి యాదగిరి, ప్రవీణ్, మార్క శ్రీనివాస్, మార్క కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

*బచ్చన్నపేట, మార్చి3 ప్రభాతవార్త :*



నిండు జీవితానికి రెండుచుక్కలు ఎంతో దోహదపడుతాయని జడ్పీచైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం గోపాల్‌నగర్‌లో చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. డాక్టర్ సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో, సబ్‌సెంటర్లలో, బస్టాండ్ వద్ద, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశారు. పుట్టిన ప్రతీ బిడ్డనుంచి ఐదేళ్లలోపు వారందరికి విధిగా పోలియోచుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా బచ్చన్నపేటలో ఎంపీటీసీలు నల్లగోని పుష్ప బాలకిషన్, అల్వాల రాధ ఎల్లయ్య, ఆలీంపూర్‌లో మసూద్, చిన్నరామన్‌చర్లలో గుర్రాల లలిత, కేశిరెడ్డిపల్లిలో కర్ణాల వేణుగోపాల్, నారాయణపూర్‌లో వైస్ ఎంపీపీ అనిల్‌రెడ్డి, నాయకులు మాసపేట రవీందర్‌రెడ్డి, కోడూరి మహాత్మచారి, నిడిగొండ శ్రీనివాస్, బుచ్చిరాజు, నారాయణరెడ్డి, రాజయ్య, దిడ్డిగ రమేష్, వేణువందన, బాలమణి, అఖిల్, సందీప్, శ్రీనివాస్, నర్సింగరావు, నాగయ్య, కర్రె నరేష్, కర్రె రమేష్, హరీష్, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియోచుక్కలు వేయించాలి

*రఘునాథపల్లి, మార్చి3 ప్రభాతవార్త :*

అప్పుడే పుట్టిన బిడ్డనుంచి మొదలుకొని ఐదు సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియోచుక్కలు వేయించాలని జడ్పీటీసీ బొల్లం అజయ్ సూచించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలియోచుక్కలు వేయించడం ద్వారా చిన్నారులు అంగవైకల్యం బారినపడకుండా ఉంటారని దీనిపై వైద్యులు, వైద్యసిబ్బంది, ఆశ వర్కర్లు అంగన్‌వాడీ తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలో 4545మంది చిన్నారులు ఉన్నారని, వారిలో 90శాతం మందికి చుక్కలు వేయడం జరిగిందని, చుక్కలు వేయించుకోలేని చిన్నారులకోసం రెండురోజులు స్పెషల్ డ్రైవ్‌పెడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కమల్‌హాసన్, కోమల్ల వైద్యాధికారి మధుకర్‌యాదవ్, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.



# పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు తప్పిన ప్రమాదం

చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త

ఆర్టీసి బస్సు పంట పొలాల్లోకి దూసుకెళ్లగా పెను ప్రమాదం తప్పిన సంఘటన మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ సమీపంలో ఆదివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నర్సంపేట ఆర్టీసి డిపోకు చెందిన బస్సు నిత్యం నర్సంపేట నుండి చెన్నారావుపేట, నెంబర్‌వన్ కాలనీ, జోజిపేట, తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేట గ్రామాల మీదుగా బోజర్వుకు వెళ్లి వస్తుంటుంది. ఇందులో భాగంగానే బస్సు పాపయ్యపేట దాటి నర్సంపేటకు వెళుతుండగా తిమ్మరాయినిపహాడ్ గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు పంటపొలాల్లోకి వెళ్లిందన్నారు. గుంతలు పడటమే గాక పైప్‌లైన్లు, కేబుళ్ల కోసం తీసిన రోడ్డుకు ఓ వైపు వెళ్లడంతో డ్రైవర్ సమయ స్ఫూర్తిగా వ్యవహరించినప్పటికి అప్పటికే బస్సు పంట పొలాల్లోకి వెళ్లిందన్నారు. అంతేగాక బస్సు స్టీరింగ్ రాడ్ సైతం ఊడిపోయిందన్నారు. ఈ ప్రమాదంతో



బస్సులోకి ప్రయాణికులంతా భయాందోళనకు గురయ్యారు. నలుగురి ప్రయాణికులకు స్వల్పంగా గాయాలయ్యాయన్నారు.

**గుంతల మయంగా పాపయ్యపేట రహదారి.....**

కాగా నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి క్రాస్ రోడ్డు నుండి పాపయ్యపేట వరకు రోడ్డంతా గుంతల మయంగా మారిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. నిత్యం ఈ మార్గంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉందన్నారు. రోడ్డు ప్రమాదకరంగా ఉన్నా అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదన్నారు. అంతేగాక ఆర్టీసి బస్సులు సైతం పాతకాలం నాటి శిథిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు. రోజు రోజుకు ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో ఆర్టీసి అధికారులు దానికి అనుగుణంగా నివారణ చర్యలు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని పలువురు కోరుతున్నారు. ఆర్టీసీ అధికారులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు తెలుసుకున్నారు.



## కష్టజీవుల పోరాట నాయకుడు లక్ష్మీనారాయణ

నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త



శ్రమజీవి హక్కుల కోసం పోరాడేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే అని అలాంటి వారిలో అమరజీవి పిట్టల లక్ష్మీనారాయణ ఒకరని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు.ఆదివారం అమరజీవి పిట్టల లక్ష్మీనారాయణ సంతాప సభ ఇటికాలపెల్లి గ్రామంలో పార్టీ మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన జరిగింది.తొలుత లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ పుట్టటం చావడం సర్వసాధారణమైనప్పటికీ ప్రజల కోసం పనిచేసిన వ్యక్తులు సమాజం ఉన్నంతవరకు ప్రజల గుండెల్లో తాగుంటాయని అలాంటి వారిలో పిట్టల లక్ష్మీనారాయణ త్యాగాలు సేవలు గుర్తుంటాయని నీతి నిజాయితీ విలువలకు కట్టుబడి ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ అడుగుజాడల్లో ఊహ తెలిసినప్పటి,నుండి ఎర్రజెండా పట్టుకొని అనేక నిర్భంధాలను తట్టుకొని పేదలకు ప్రభుత్వ భూములు దక్కాలని ప్రజా సమస్యలు పరిష్కరించాలని అనేక పోరాటాలకు నాయకత్వం వహించి కడవరకు సమాజ మార్పు కోసం పనిచేసిన పిట్టల లక్ష్మీనారాయణ త్యాగాలను మరువలేమని అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమార స్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకుడు ఈర్ల పైడి, ఎంసిపిఐ(యు) రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా ప్రతాప్‌రెడ్డి

నల్లబెల్లి, మార్చి 3, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ నల్లబెల్లి మండల అధ్యక్షునిగా కన్నారావుపేట గ్రామానికి చెందిన బొద్దిరెడ్డిప్రతాప్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా పార్టీల మండల అధ్యక్షులతో పాటు నల్లబెల్లి మండల అధ్యక్షునిగా ప్రతాప్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిప్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండో సారి మండల అధ్యక్షునిగా అవకాశం కల్పించిన పార్టీ అదిష్టానానికి నియోజకవర్గ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట నియోజకవర్గ ఇంచార్జి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీను, జిల్లా సీనియర్ నాయకుడు తడుక అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొనగా వీరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పట్టణంలో పల్స్‌పోలియో

నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త



పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో ఈ కార్యక్రమాన్ని గుంటి రజిని కిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి తప్పనిసరి పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రామాలయం అంగన్‌వాడి కేంద్రంలో వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించగా అంగన్‌వాడి కార్యకర్త నల్ల భారతి శ్రీరామోజు మురళి, ఆర్పి రజితలు పాల్గొన్నారు. అదేవిధంగా బస్టాండ్ ఆవరణంలో వినియోగదారుల సంఘాల ప్రతినిధుల రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్ పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నాగెల్లి సారంగం, విజిలెన్స్ కమిటి మెంబర్ గండి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

చిన్నపిల్లలు పల్స్‌పోలియో చుక్కలు వేసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని డాక్టర్ కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలు పల్స్‌పోలియో చుక్కలు వేసుకుంటే దనుర్వాతం రాదన్నారు. శారీరక దారుడ్యం పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, ఫార్మసిస్టు రమణ, ఏఎన్ఎంలు సరస్వతి, రజిత, యూడీసీ రవీందర్, ఆశాలు సునిత తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా రజిని భారతి,

నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త



తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటి ఉపాధ్యక్షురాలుగా పట్టణానికి చెందిన చిలువేరు రజిని భారతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నర్సంపేట పద్మశాలి మహిళా కులబాందవులు రజిని భారతిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆడెపు రమాదేవి, ములుకల ఇందిరా, సామల రేణుక, అడ్డగట్ట భాగ్య, వెంగల సంధ్య, రాజాలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలి

**-సీసీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్**

నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త




బిజెపి అవలంబిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు.సీపీఎం నర్సంపేట నియోజకవర్గ ముఖ్య నాయకులకు స్టడీ సర్కిల్ సమావేశం జిల్లా కార్యదర్శి సభ్యులు ఈసంపెల్లి బాబు అధ్యక్షతన నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ దేశంలో సిపిఎం అధికారంలోకి 9 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆకలితో ప్రతి 11 నిమిషాలకు ఒకరు చనిపోతున్నారు.క్షయవ్యాధితో ప్రతి సంవత్సరం 50వేల మంది చనిపోతున్నారని 5 సంవత్సరాలలోపు పిల్లలలో 68శాతం రక్తహీనతో బాధపడుచున్నారు.మహిళలలో 58శాతం మంది సరైన పోషక ఆహారం అందక బాధపడుచున్న పరిస్థితి ఉంది, ఒక్క శాతంగా ఉన్న ధనవంతుల వద్ద 60శాతం సంపద పోగుపడగా కాయకష్టం చేసే 50శాతం ప్రజల వద్ద 3శాతం మాత్రమే సంపద ఉందన్నారు.బిజెపిని రాబోయే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు, బుర్రి ఆంజనేయులు, అక్కపెల్లి సుధాకర్,కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మొగులోజు శారదా, జగన్నాధం కార్తీక్, వజ్జంతి విజయ్, ఎండి ఫరిదా, బిట్ర స్వప్న,సింగారపు బాబు, విలియం కేరి తదితరులు పాల్గొన్నారు.

## విలీన మహాసభలకు బయలుదేరిన సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ నాయకులు

నర్సంపేట,మార్చి 3, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కేంద్రంలో మార్చి3న ఎస్ఆర్ బిజిఎన్ఆర్ కళాశాల నుండి భారీ ర్యాలీ అనంతరం పెవిలియన్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు 4, 5 తేదీలలో జరిగే ప్రతినిధుల సభకు నర్సంపేట డివిజన్‌లోని వివిధ గ్రామాల నుండి ప్రజాపంథా నాయకులు, కార్యకర్తలు ఆదివారం బయలు దేరారు.భారత దేశంలోని దాదాపుగా 18 రాష్ట్రాల నుండి మూడు విప్లవ పార్టీలు ఒకే వేదికగా ఒక్కటవబోతున్నాయని,సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ, పిసిసి సిపిఐ(ఎంఎల్), సిపిఐ(ఎంఎల్) రెవల్యూషనరీ పార్టీలు విలీనమై దేశ వ్యాప్తంగా ఒకే విప్లవ పార్టీగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పేరుతో ఆవిర్భవించబోతుందని తెలిపారు.ఈ మూడు విప్లవ పార్టీల కలయిక భారత విప్లవోద్యమంలో ఒక మైలు రాయిగా భారత దేశ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, జిల్లా నాయకులు అడ్డూరిరాజు, మైదం పాణి, పసునూరి రాజు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, రాష్ట్ర నాయకులు అలువాల నరేష్, కత్తుల కొమరన్న,లింగన్న, జవహర్లాల్, ల్యాదల్ల ఎల్లయ్య, మోహన్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.






# చుక్కల మందుకు చక్కని స్పందన

*చిట్యాల, మార్చి 3, ప్రభాతవార్త*

రెండు చుక్కల మందును వేయించి పోలీయో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, ఎంపిడిఓ రామయ్యలు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పల్స్ పోలీయో చుక్కల కార్యక్రమానికి వారు హాజరై చిన్న పిల్లలకు పల్స్ పోలీయో చుక్కలను వేశారు. మండలకేంద్రంలో మెడికల్ ఆఫీసర్ నవిత ఆదేశాల మేరకు ఏఎన్ఎం సుమలత ఆధ్వర్యంలో చేపట్టిన చుక్కల మందుకు చక్కని స్పందన లభించింది. కార్యక్రమంలో ఎంపిటీసీ కటుకూరి పద్మ, దెబ్బేట అనిల్, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, హెల్త్ అసిస్టెంట్ సుధీర్, ఏఎన్ఎంలు జయలత, మౌనిక, ఆశా వర్కర్లు విజయ, మానస, విశాల తదితరులు పాల్గొన్నారు.

**రేగొండలో..:** చిన్నారులకు పోలీయో చుక్కలు వేయించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎంపిపి పున్నం లక్ష్మి-రవి అన్నారు. అప్పుడే పుట్టిన పాప నుంచి 5ఏండ్ల లోపు పిల్లల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పోలీయో చుక్కల పంపిణి కార్యక్రమాన్ని ఆదివారం మండలంలో వైద్య సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు. పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ హిమబిందు మండలం లో 39బూత్‌లు ఏర్పాటు చేసి



పోలీయో చుక్కలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మొత్తం మండల ంలో 5,533 మంది చిన్నారులు ఉండగా 4,769మంది చిన్నారులకు పోలీయో చుక్కలను వేసినట్లు వైద్యాధి . కారిణీ హిమబిందు తెలిపారు. మండలకేంద్రంలో జరిగిన పల్స్‌పోలీయో చుక్కల పంపిణీ కార్యక్రమానికి ఎంపిపి పున్నం లక్ష్మి-రవి హాజరై చిన్నారులకు పోలీయో చుక్కలను వేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ లింగారెడ్డి, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కరుకల పాల్గొన్నారు.

## సెలవోజు చంద్రమౌళి సద్గురుకి ఘనసన్మానం

*పాలకుర్తి, మార్చి3 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రం మల్లంపల్లి గ్రామవాసి సర్ సివి.రామన్ అకాడమీ సాంస్కృతిక సేవాసంస్థ రుద్రాక్ష వైభవ పీఠం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ హరిహర కళాభవన్ క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ నిత్య నిర్మాలానంద డాక్టర్ సెలువోజు చంద్రమౌళి సద్గురుకి ఘనంగా సన్మానం చేసి స్వర్ణకంకణం గోల్డ్‌మెడల్, కిరీట ధారణతో సేవా వైభవ ఆధ్యాత్మిక రత్న అను బిరుదు నోసంగి ఘనంగా సన్మానించారు. ఈసన్మాన కార్యక్రమానికి బ్రహ్మశ్రీ డాక్టర్ కృష్ణ చాముండేశ్వర మహర్షి అడిషనల్ ఎస్పీ డాక్టర్ పగడాల అశోక్, ఆధ్యాత్మిక గురువులతోపాటు సినీ ప్రముఖులు కాదంబరీ కిరణ్ మనం సైతం ఫౌండర్, హాస్యనటుడు జెన్నీ సద్గురు ని స్వర్ణకంకణం తొడిగి కిరీట ధారణ చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అనేకులు గురుభక్తులు, బంధువులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్వందుల మల్లేశ్ ప్రసన్న, రామగిరి దామోదర్ ధనలక్ష్మి, యోగా గురు, వసంతలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మల్లంపల్లి గ్రామవాసి అయినందుకు గ్రామస్తులందరు సద్గురుకి శుభాకాంక్షలు తెలిపారు.

## 108 వాహనంలో ప్రసనం తల్లి బిడ్డ క్షేమం

*టేకుమట్ల, మార్చి 03, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి (బి) గ్రామానికి చెందిన కాసాని సుమలతకు పురిటి నొప్పులు రాగా 108 వాహనంలో వెంకట్రావుపల్లి (బి) నుండి చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో పురిటి నొప్పులు ఎక్కువై మార్గమధ్యలో పాప జన్మించిందని, తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని, వారి ఇరువురిని చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందని 108 వాహన ఫైలట్ చేరి రవీందర్, టెక్నిషియన్ మూగల రాజు తెలిపారు. కాగా ఫైలెట్ చేరి రవీందర్‌ను మూగల రాజును సుమలత కుటుంబ సభ్యులు, మండల ప్రజలు అభినందించారు.



## రెండు చుక్కలు నిండు నూరేళ్ల జీవితానికి

**-పల్స్ పోలియోలో పాల్గొన్న ఎంపిపి రెడ్డిమల్లారెడ్డి**

**-ఎంపిటీసిల ఫోరం మండల అధ్యక్షులు రవి**

*టేకుమట్ల, మార్చి 03, ప్రభాతవార్త*



రెండు పల్స్ పోలియో చుక్కలు నిండు నూరేళ్ల జీవితానికి ఎంతగానో దోహదపడతాయని ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి (బి) గ్రామంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, వెల్లంపల్లి గ్రామంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి హాజరై పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మట్లాడుతూ అప్పుడే పుట్టిన పాప నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం వల్ల పిల్లలు పోలియో మహమ్మారి బారిన పడకుండా కాపాడుకోవచ్చని వారు అన్నారు. ఈ ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాడానికి అందుబాటులో లేని పిల్లల కోసం మండల వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు అంగన్‌వ్వాడి టీచర్లు ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి తిరుగుతూ పల్స్ పోలియో చుక్కలు మిగిలిపోయిన పిల్లలకు వేయడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సది ్వనియోగం చేసుకోవాలని వారు అన్నారు. పల్స్ పోలియో సందర్భంగా మండలంలో 1876 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఆశాజ్యోతి డాక్టర్ మధురిమ, హెచ్ ఈ ఓ జమాలుద్దీన్, డబ్యూహెచ్ఓ శ్రావణ్‌రెడ్డి, రూట్ సుపర్‌వైజర్‌లు కృష్ణారెడ్డి, సతీష్, ఫార్మసిస్ట్ రమేష్, డిఈఓ బోజ్జపల్లి రమేష్, ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి సంగీత స్వరూప మంజుల ఆశా కార్యకర్తలు అంగన్‌వ్వాడి టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకం మూడు బాటలకొచ్చింది

*రేగొండ, మార్చి 3, ప్రభాతవార్త*

ప్రపంచాన్ని అరక్షన:లో అరిచేతులో వీక్షిస్తున్న ఈరోజుల్లో మూఢనమ్మకం ఇంకా గ్రామాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. మండలకేంద్రంలోని రావులపల్లిలో మూడు బాటల కాడ కొబ్బరికాయలు, నిమ్మకాయలు, జీడిగింజలు, బుక్కాగులాలను గుర్తు తెలియని గ్రామస్థులు వేసి వెళ్లారు. అయితే ఉదయం అటుగా వచ్చిన ప్రజలు వాటిని చూసి భయబ్రాంతులకు గురయ్యారు. కొంతమంది హేతువాదులు మాత్రం మూఢనమ్మకాల భారినపడి ప్రజలు ఇంకా ఇబ్బందులకు గురవుతున్నారని చర్చించుకుంటున్నారు. రోగాల భారిన పడిన వారికి ఏఓ మంత్రాలు చేశారని అపోహాతో ఇలాంటి మూఢనమ్మకాల పనులు చేస్తున్నారని అంటున్నారు.

## నీళ్లతొట్టిలోని విషగుళికలకు రెండు ఎడ్లు మృతి

*రఘునాథపల్లి, మార్చి3 ప్రభాతవార్త :*



రైతుమీద కక్షతో పశువులు నీళ్లుతాగే తొట్టిలో గుర్తుతెలియని వ్యక్తులు విషగుళికలు కలపడంతో ఆ నీటిని తాగిన రెండు కాడెడ్లు మృత్యువాత పడగా మరొకటి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మేకలగట్టు గ్రామానికిచెందిన బానోతు తిరుపతికి సంబంధించిన మూడు పశువులను పొలంవద్ద కొట్టంలో కట్టేసి ఇంటికి రావడం జరిగిందని, ఐతే గుర్తుతెలియని దుండగులు పశువులు నీళ్లుతాగే తొట్టిలో విషగుళికలు కలిపారు. అసలే వేసవి కాలం కావడంతో అవి దాహంతో పశువుల తొట్టెలోని నీటిని తాగాయి. దీంతో ఆ మూడింటిలో రెండు మృతువాత పడగా ఒకటి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. పశువులు మృతిచెందడంతో రైతు కుటుంబాన్ని తీవ్రంగా కలచివేసింది. మూగ జీవాల ఉసురు తీసిన దుండగులను అధికారులు గుర్తించి కఠినంగా శిక్షించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చిల్పూర్ ఎస్ఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

*చిల్పూర్, మార్చి3 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ముత్యం రాజేందర్‌ను బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్, పార్టీ సీనియర్ నాయకులు ఉడుత వెంకటనారాయణ, వెన్నం మాధవరెడ్డి, రంగురమేష్, జనగామ జిల్లా జాగృతి ప్రెసిడెంట్, చిల్పూర్ మండల యూత్ ప్రెసిడెంట్ నారగోని రవిచంద్ర, చిల్పూర్ యూత్ సభ్యులు రంజిత్, కిషన్, లింగన్న, అజయ్, రావణ్‌రమేష్, అరుణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బెస్ట్ సర్వీస్ సోసైటీ నేషనల్ అవార్డు అందుకున్న బోయిని రాజు

*రేగొండ, మార్చి 3, ప్రభాతవార్త*

బెస్ట్ సర్వీస్ సోసైటీ నేషనల్ అవార్డు-2024 సంవత్సరంనకు గాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన బోయిన రాజు యాదవ్ బెస్ట్ సర్వీస్ సోసైటీ నేషనల్ అవార్డు అందుకున్నారు. రాజు గ్రామంలో ఆర్ఎంపి డాక్టర్‌గాను, మీడియా రంగంలో తనదైన ముద్ర వేస్తూ ఎన్నో సమస్యలపైన తన కలాన్ని ఎక్కువపెట్టి సమస్యలు పరిష్కరించడంలో దోహదపడ్డందుకు గాను మార్చ్ 3న హైదరామాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలోని వీర తెలంగాణ సాయుధ పోరాట అగ్నికణం దొడ్డి కొమురయ్య భవన్‌లో జరిగిన బహుజన సాహిత్యం అకాడమీ 7వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ(బిఎస్‌ఏ) జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. సమాజానికి తనవంతుగా ఎప్పుడు వెనుకాడబోమని, అవార్డు తనకు ప్రోత్సాహకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అవార్డు అందజేసిన వారిలో బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, నేషనల్ జనరల్ సెక్రటరీ యు.సుబ్రహ్మణ్యన్, సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ జి.విష్ణువర్ధన్, నేషనల్ కో-ఆర్డినేటర్ విజయ లలిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యులు తాటికంటి ఐలయ్య తదితరులు ఉన్నారు.

# కురవి ఆలయ కమిటీ నియామకం

## -జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే, కమిటీ సభ్యులు

కురవి,మార్చి3,ప్రభాతవార్త

భద్రకాళి సమేత వీరభద్రస్వామి జాతర సందర్భంగా పాలకమండలిని నియామకం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో పాలకమండలి ప్రమాణస్వీకారం చేశారు. ఆలయ చైర్మన్‌గా కొర్ని రవీందర్, కమిటీ సభ్యులుగా బాలగాని శ్రీనివాస్‌గౌడ్, కుదురుపాక ఉప్పలయ్య, బందెల సంజీవరెడ్డి, దొంగల జనార్ధన్‌రెడ్డి, ధరావత్ రజిత, భూక్య భక్ష, గాదెల బిక్షపతి, చిన్నం గణేష్, ప్రొద్దుటూరి సత్యనారాయణ, భూక్య శక్రు, గుగులోతు సోమ్లు, వెంపటి శ్రీను, టి.వెంకటేషంగౌడ్, కాసుల మల్లికార్జున్‌లను నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ వంశంపారంపర్య అర్చకులు



పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ నూతన పాలకమండలి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతరకు సంబందించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే పాలకమండలితో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మహాలక్ష్మి పథకం కింద జీరో కరెంట్ బిల్లును ప్రారంభించారు. అదేవిధంగా పల్స్‌పోలియో కార్యక్రమం సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, నారాయణ రాజేందర్‌కుమార్, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, కాలం రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, పలువురు ధర్మకర్తలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది రవి, వంశంపారం పర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమారన, రమేష్, శ్రీనివాస్, శివుడు, పుణ్యమూర్తి, అభిలాష్, వేదపండితులు శ్రీకాంత్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు పోలియోచుక్కలు

## - ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల, మార్చి3 ప్రభాతవార్త:



రెండు పల్స్‌పోలియో చిన్నారుల నిండు జీవితాలను రక్షిస్తుందని ప్రతిఒక్కరు తమ పిల్లలకు పోలియోచుక్కలు వేయించి నిండు జీవితాన్ని అందించాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. జాతీయ పల్స్‌పోలీయో సందర్భంగా ప్రభుత్వ నోడల్ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ ఆద్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ అంబరీషా, డబ్ల్యూహెచ్‌ఓ రాష్ట్ర పరిశీలన అధికారి డాక్టర్ శ్రీకాంత్, ఎంపిపి బట్టు నాగరాజు, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపిటిసిలు, అధికారులతో కలిసి చిన్నారులకు చుక్కలు వేసి ప్రారంభించారు. 0-5సంవత్సరాల ప్రతిపిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. నోడల్ అధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ మాట్లాడుతు మండలంలో మొత్తం 30బూత్‌కేంద్రాలను, 2ట్రాన్సిట్ పాయింట్లను, 3రూట్ సూపర్‌వైజర్లను ఏర్పాటు చేసి మండలంలో నమోదైన 3008 పిల్లలకు గాను 2878మంది పిల్లలకు విజయవంతంగా చుక్కలు వేయడం జరిగిందన్నారు. 96శాతం పూర్తిచేసినట్లు ప్రత్యేక డ్రైవ్ ద్వారా వైద్యసిబ్బందితో 4వ, 5వ తేదిలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తు 100శాతం పూర్తి చేస్తామన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ పార్టీల నాయకులకు, ప్రతిఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మంగమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్, గార్ల, బయ్యారం సిఐ రవి, ఎస్సై జీనత్‌కుమార్, ఎంపిఓ రజిని, సొసైటి డైరక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, హెల్త్ అధికారి సక్కుబాయి, డాక్టర్ నవీన్, డాక్టర్ అనిత, డాక్టర్ అనిలా, రజిత, వేణుమాధవ్, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, వైద్యసిబ్బంది స్వప్న, రమణమ్మ, రత్నాకర్, పుష్ప, వివిధ పార్టీల నాయకులు ధనియాకుల రామారావు, కందునూరి శ్రీనివాస్, రావూక విమల్‌కుమార్‌జైన్, అజ్మీర వెంకన్న, యాకూబ్‌పాష, రాంసింగ్, అశోక్, మల్లిబాబు, భూక్య రాంసింగ్, కిషోర్, బోడ శ్రీకాంత్, గుగులోత్ శ్రీను, స్వచ్ఛంద సేవకులు ప్రముఖులు మహవీర్‌జైన్, ఆనంద్‌కుమార్ జైన్, కమల్‌కుమార్‌జైన్, గణేష్‌యువసేన కమిటి కట్టా రమేష్, విశాల్, హరీష్, సాయి, తదితరులున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరతను తీర్చాలి

గార్ల, మార్చి3 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని 30పడకల ఆసుపత్రిలో సరియైన వైద్యులు, వైద్యఇబ్బంది లేక మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సరిపడ వైద్యులు, వైద్యసిబ్బందిని నియమించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతీయ పల్స్‌పోలియో కేంద్రంలో పోలీయో చుక్కలు వేసి ప్రారంభించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్యను పల్స్‌పోలియో అనంతరం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు స్థానిక ఆసుపత్రి వైద్యవిధానపరిషత్‌లో ఉన్న గతంలో వైద్యలు అందుబాటులో ఉండగా 300పైగా రోగులు ప్రభుత్వవైద్యాన్ని సద్వినియోగం చేసుకొనేవారన్నారు. ప్రస్తుతం ఉన్నవైద్యలను జిల్లాఆసుపత్రికి ఎటాచ్ చేయడంతో సరియైన వైద్యులు, వైద్యసిబ్బంది లేక ఆసుపత్రి వెలవెల పోతుందని, ప్రవేటు ఆసుపత్రి వైద్యం చేయించుకవడానికి స్తోమత లేక గిరిజనులు ఆందోళన చెందుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. వైద్యపరికరాలు ఉండి వైద్యులు లేకపోవడం మండల ప్రజల పరిస్థితి యదావిధికి వచ్చిందని యదావిధిగా వైద్యులను, వైద్యసిబ్బంది నియమించేందుకు తమ వంతు కృషి చేసి మండల ప్రజల ఇబ్బందులు తీర్చాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. మండలపార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుంది

## -ఎమ్మెల్యే మాధవరెడ్డి

నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజోప యోగమైన పాలన అందిస్తుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలలో ఆదివారం నర్సంపేటలో గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని 18వ వార్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తామని నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. గృహ జ్యోతి పథకాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రాన్స్‌కో అధికారులు, స్థానిక కౌన్సిలర్లు వేముల సాంబయ్యగౌడ్, ఎలకంటి విజయ్, బత్తిని రాజేందర్, పెండెం లక్ష్మిరామానర్, ములుకల వినోద సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# భావి జీవితానికి రెండు చుక్కలు

మరిపెడ,మార్చి3,ప్రభాతవార్త



సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి నిండు జీవితాన్ని సుఖజీవితంగా మార్చాలని మరిపెడ మున్సిపాలిటి చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల్లో వచ్చే అంగవైకల్య నివారణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతియోటా నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని సదద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. మరిపెడ మండలాన్ని పోలియో రహిత మండలంగా తీర్చి దిద్దడానికి ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. వైద్యాధికారులు డాక్టర్ రవి, డాక్టర్ మానస, హెల్త్ సూపర్‌వైజర్‌లు శోభ, లక్ష్మి, వైద్యసిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

# దాడవాయి సంఘం నూతన కమిటీ సభ్యుల ఎన్నిక

మహబూబాబాద్,మార్చి3,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర దడవాయి రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ సంఘం అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్.రవికుమార్‌ల పిలుపు మేరకు ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర కోశాధికారిగా వరంగల్ మార్కెట్‌కు చెదిన బోనాల వీరన్న, ఉపాధ్యక్షులుగా నీలం రాజేష్, పుట్ట కొమురయ్య, జాయింట్ సెక్రటరీగా శ్రీనివాస్‌రెడ్డి, సంతు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎర్రం అశోక్, శ్రీనివాస్ అదేవిధంగా మరికొంతమందిని రాష్ట్ర బాడిలో చేరుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని దడవాయిలందరికి పూర్తిస్థాయిలో పని కల్పిస్తూ దడవాయిలందరిని నాల్గొవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వం జీతం ఇచ్చే విధంగా కృషిచేయాలని నిర్ణయించామన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నల్లబెల్లి, మార్చి 3, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఉదయశ్రీ పాఠశాలలో 2003-04లో పదో తరగతి వరకు విద్యనభ్యాసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం విద్యర్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి విద్యార్థులు నేటి సమాజంలో ఏయే రంగాల్లో ఉన్నారో ఒకరినొకరు తెలుసుకున్నారు. నాటి బాల్య స్మృతులను గుర్తు చేసుకొని కన్నీటి పర్యాంతంతో పాటు ఆనందబాష్పాలు కార్చారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమవంతు విద్యనభ్యాసించిన విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు ఆ విద్యార్థి తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయుడే ఎక్కువగా ఆనందించడంతో పాటు గర్విస్తాడని వారు గుర్తు చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు, విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు సమ్మయ్య, మల్లారెడ్డి, జయరావు, అజయ్, సాంబమూర్తి, కోటితో పాటు పూర్వ విద్యార్థులు సురేందర్‌రెడ్డి, సాంబరాజు, సురేష్, మదు, రాజేష్, శ్రీను, స్రవంతి, స్వాతి, శ్వేత, సులోచన, సుమలత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులు

## మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్

ములుగు, మార్చి 3, ప్రభాతవార్త : జాకారం గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను



ఉన్నతాధికారులు అమలు చేయాలని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ జాకారం గ్రామానికి వచ్చి ముదిరాజుల సమక్షంలో ఆయన మాట్లాడారు. గత 8 దశాబ్దాల క్రితం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే దారిలో ములుగు సమీపంలోని జాకారం గ్రామంలో వెలిసిన గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులుగా ఉండే వారని చరిత్ర చెబుతున్న సత్యమని, దానికి కోర్టుకు సమర్పించగా కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. జాకారం గ్రామ గట్టమ్మ ముదిరాజు (తెనుగు) పూజారుల సేవా పరస్పర సహాయక సంఘం అధ్యక్షులు ఈర్ల చేరాలు అధ్యక్షతన గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ 1953 వ సంవత్సరంలో గట్టమ్మ దేవాలయం ఏర్పాటు చేసుకుని ముదిరాజులే పూజలు నిర్వహించేవారని, 1998 వ సంవత్సరంలో ములుగు ప్రాంతం వారు అది వాళ్ల ఏరియా అని అనడంతో సర్వే చేయించగా అది జాకారం గ్రామ పరిధిలోనిదేనని అప్పటి అధికారులు సర్వే రిపోర్టు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ నాయకపోడు సేవా ట్రైబల్ సంఘం రి.నెం. 1082 / 93 అనే సంఘం అప్పటి ఆదిలాబాద్ జిల్లా మందమర్రి పేరున ఉందని అదే పేరుతో ములుగు జిల్లాలో సంఘం ఉన్నట్లు సృష్టించి కోర్టును ఆశ్రయించి తప్పుదోవ పట్టించినందుకు అప్పట్లో కొందరికీ జైలు శిక్ష కూడా పడిందని ఆయన తెలిపారు. 2000, 2002 సంవత్సరంలో అలాగే 2009 వ సంవత్సరంలో కేస్ లన్నీ నాయకపోడు సేవా సంఘం ములుగు పేరుతో కె. లక్ష్మయ్య, ఆకుల మొగిలి, పేర్లతో కోర్టులో కేసు వేసినారని దానికి ఎవరు కూడా హాజరు కాకపోవడంతో కోర్టు కేసు కొట్టివేశారని ఆయన వివరించారు. 2010 సంవత్సరంలో జిపి/వరంగల్/180/2010 తేదీ 24.12.2010 నాడు గవర్నమెంట్ ప్లీడర్ వరంగల్ వారు గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులని లీగల్ ఒపీనియన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ముదిరాజులు కోర్టు చుట్టు తిరుగుతూనే ఈర్ల చేరాలు అండ్ దండబోయిన రఘుపతి పేర్ల మీద రిట్ పిటీషన్ 4122/2024 ప్రకారం 15.02.2024 నాడు జాకారం గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులని తీర్పు ఇస్తూ ఉత్తర్వులను ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ డిపార్ట్ మెంట్ ఆఫ్ తెలంగాణ కు స్థానిక ములుగు జిల్లా కలెక్టర్‌కు స్థానిక ఆర్డీవోకు పంపడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి గట్టమ్మ దేవాలయంలో ముదిరాజులే పూజారులుగా నియమిస్తూ కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని పులి దేవేందర్ డిమాండ్ చేశారు. ఇప్పటి నుండి జాకారంలో ముదిరాజులు ఐక్యతతో ఉండి మన హక్కుల కోసం పోరాటాలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర నాయకులు నీరటి రాజు, ములుగు జిల్లా మెపా కన్వీనర్ అచ్చునూరి కిషన్, కృష్ణ, చిరంజీవి, ఈర్ల చేరాలు, దండబోయిన రఘుపతి, శామంతుల సమ్ములు, కొమురయ్య, అన్నెబోయిన రవీందర్, భద్రయ్య, మల్లయ్య, జనార్ధన్, ఒద్దుల ఐలయ్య, అనుప కొమురయ్య, వనం ఐలు కొంరు, రుద్రబోయిన రమేష్, ఈర్ల మొగిలి, వనం సునీత, కుక్కల కేత, వనం కవిత, వనం కుమార్, రుద్రవీణ లలిత, దండెబోయిన స్వరూప, కంచెం సాగర్, మంద శ్రీను, కుక్కల శంకర్, ఈర్ల శ్రీశైలం, పిట్టల వెంకన్న, పాండవుల యాదగిరి, పోలెబోయిన ఐలయ్య, అనుప సాంబయ్య, అనుప రమేష్, గ్రామసర్పంచ్ దాసరి రమేష్, మామిడిశెట్టి పెద్ద మల్లయ్యతో ముదిరాజు కులస్థులు, గ్రామ పెద్దలు, మెపా సభ్యులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహం

## ప్రకటించిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి
## రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలి
## రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డెపల్లి



ములుగు, మార్చి 3, ప్రభాతవార్త : హైదరాబాద్‌లోని ట్యాంకు బండ్‌పై వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని, అలాగే ఆయనకు కృతజ్ఞతలు తెలిపినట్లు తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డెపల్లి సారంగ పాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంచాలపు శ్రీనివాస్ రావు, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల కమిటీలు సిఎం ప్రకటన పట్ల వివిధ కార్యక్రమాలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. 2016 లో రేవంత్ రెడ్డి రజకులను ఎస్సీ రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటించారని, దానిని ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేయాలని వారు కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలో రజకులకు ఒక పార్లమెంట్ స్థానం కేటాయించాలని, ప్రభుత్వ సంస్థల్లో దోబీ పోస్టులను వెంటనే రజకుల చేత నింపాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య పరస్థితుల దృష్ట్యా హెల్త్ కార్డులు జారీ చేయాలని వారు తెలిపారు.

# పోలియో రహిత సమాజమే అందరి బాధ్యత

పెద్దవంగర,మార్చి3,ప్రభాతవార్త

పోలియో రహిత సమాజమే మనందరి బాధ్యత అని డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ గుండాల మురళిధర్ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలకేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుందని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలియో చుక్కలు వేసే విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని వైద్యసిబ్బందికి సూచించారు. వైద్యసిబ్బందికి అప్పగించిన గ్రామాలు, వార్డులలో ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టకుండా ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.ఎచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి

నూతనకల్,3మార్చి,ప్రభాతవార్త: తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు మేనమామ అయిన దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధర్మరావు ఉప్పలయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా ఆదివారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ మృతుని గ్రామానికి రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావుతో కలిసి వెళ్లి ఉప్పలయ్య చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట దంతాలపల్లి ఎంపీపీ ఒల్రాద్రి ఉమా మల్లారెడ్డి, తుంగతుర్తి వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు రజాక్, మామిడి సర్వయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, గుండగాని రాములుగౌడ్,, దొంగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు


## పోలియో రహిత సమాజమే అందరి బాధ్యత

పెద్దవంగర,మార్చి3,ప్రభాతవార్త



పోలియో రహిత సమాజమే మనందరి బాధ్యత అని డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ గుండాల మురళిధర్ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలకేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుందని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలియో చుక్కలు వేసే విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని వైద్యసిబ్బందికి సూచించారు. వైద్యసిబ్బందికి అప్పగించిన గ్రామాలు, వార్డులలో ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టకుండా ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.ఎచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


# పేద ప్రజలు అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

నూతనకల్,3మార్చి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకం కింద 200యూనిట్ల లోపల వారికి, జీరో ఉచిత కరెంట్ బిల్లును ఆదివారం తూర్పుగూడెం గ్రామంలో అందించడం అభినందనీయమని



మాజీ ఉపసర్పంచ్ గుండగాని మహేందర్‌గౌడ్ అన్నారు. లక్షల కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు నర్మించి అప్పులు చేసి కనీసం రెండు సంవత్సరాలు కూడా కాకపోయినప్పటికి, మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం దారుణమని అన్నారు. కావాలని బీఆర్ఎస్ నాయకులు రైతులను ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యారేజ్ కట్టించిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దురుసుగా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. రానున్న రోజుల్లో గ్రామాల్లోని ప్రతి బీదవాడికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అందనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుధాకర్, మల్లాచారి, ఎల్లయ్యగౌడ్, వెంకటమ్మ, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల జేఎల్ ఉద్యోగానికి ఎంపికైన హరికృష్ణ

దేవకొండ మార్చి 3 ప్రభాతవార్త: కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన ఎరుకలి హరికృష్ణ ఇటీవల వెలువడిన గురుకుల ఫలితాలల్లో ఫిజిక్స్ జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం హరికృష్ణ 2017లో టీఎస్‌పిఎస్‌సీ నిర్వహించిన గురుకుల ఉపాధ్యాయ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగం సాధించి దేవరకొండలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. తన ఇద్దరు చెల్లెలు అయిన సామ్రాజ్యం 2008లో, వరలక్ష్మి 2012లో ఎస్‌జీటీ ఉద్యోగాలకు ఎంపికయి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి తన తల్లిదండ్రుల కష్టంతో సాధారణ జీవితం గడుపుతూ పట్టుదల కృషితో విజయం సాధించానని నాతో పాటు నా చెల్లెళ్లు కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని వరుస విజయాలలో వెన్నంటి ఉండి ప్రోత్సహించిన తన భార్యకు కుటుంబ సభ్యులకు, మిత్రులకు, తోటి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయ వృత్తితో రాణించడంతో వారి గురువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉత్సవాల నిర్వహణకు అందరు సహకరించాలి

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*

గూడూరులోని సనాతన శివాలయంలో ఈనెల 6 నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అందరు సహకరించాలని శివాలయ కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేసారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి కార్యాచరణ రూపొందించుకునేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ ప్రతినిధులు పలు అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా మహాశివరాత్రి వేడుకలను ఆలయంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకొరకు ఆర్థిక వనరుల సమీకరణకు సంబంధించి అనుసరించాల్సిన మార్గాలపై చర్చించారు. బృందాల వారీగా భాధ్యతలు తీసుకొని ఉత్సవాలను విజయవంతం చేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవాల గురించి విస్తృత ప్రచారం చేపట్టేందుకు మూడు రోజుల కార్యక్రమాల వివరాలతో ముద్రించిన కరపత్రాలను కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించి వాటి పంపిణి ప్రక్రియ చేపట్టారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డితో పాటు సభ్యులు బీరం శ్రీపాల్‌రెడ్డి, పెసరి శివ, గాదె సాగర్, సోమశేఖర్, బాషబోయిన అయిలయ్య, నవీన్‌కుమార్, మండల మల్లేష్, చంటి స్వామి, కందికొండ శ్రీనివాస్, మురళి, నాగరాజు, విజయ్, యుగేంధర్, రాజు, శివ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌పార్టీ నిర్ణయం వెనక్కు తీసుకోవాలి

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*

మానుకోట పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థిని ఖరారు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని ఆదివాసీ జెఎసి కోకన్వీనర్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్, కార్యదర్శి పడిగే నాగేశ్వర్‌రావులు డిమాండ్ చేసారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్క్రీనింగ్ కమిటీ పార్లమెంటు అభ్యర్థుల పేర్లను ఫైనల్ చేసి ఎఐసిసికి పంపినట్లు మీడియాలో ప్రచారం జరిగిందని, అందులో మానుకోట పార్లమెంట్ నియోజకవర్గానికి లంబాడ సామాజిక వర్గానికి చెందిన బలరాంనాయక్ పేరును పంపించినట్లు తెలిసిందని, దీనిని తమ ఆదవాసీ సమాజం ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నదన్నారు. మానుకోట నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో నాలుగు అసెంబ్లీ స్థానాల్లో ఆదివాసీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా ఉన్నారని, ఈ పార్లమెంట్ నియోజవర్గంలో 6 లక్షలకు పైగా ఆదివాసీ జనాభా ఉందని అన్నారు. ఈసారి కాంగ్రెస్ నుండి పార్లమెంట్ అభ్యర్థిగా ఆదివాసీ వర్గానికి చెందిన వారికి టికెట్ కేటాయించకుంటే కాంగ్రెస్‌పార్టీ బలపరచిన లంబాడ సామాజికవర్గ నాయకులను ఆదివాసీ గూడాలలోకి రాకుండా అడ్డుకుంటామని, ఆదివాసీలంటే ఏమిటో కాంగ్రెస్‌పార్టీకి తెలిసే విధంగా చేస్తామని అన్నారు. మానుకోట ఎంపి టికెట్ విషయంలో కాంగ్రెస్‌పార్టీ ప్రస్తుతం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని ఆదివాసీ అభ్యర్థికే టికెట్ కేటాయించాలని సుధాకర్, నాగేశ్వర్‌రావులు డిమాండ్ చేసారు.

# పోటాపోటీగా పల్స్‌పోలియో

## 95 శాతం లక్ష్యాలు పూర్తి

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*

మండలంలో ఆదివారం జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. మండలంలోని రెండు పిహెచ్‌సిల పరిధిలో వైద్యాధికారులు, సిబ్బంది పోటా పోటీగా పని చేసి ఒక్కరోజులోనే 95 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసారు. మారు మూల అటవీ ప్రాంతాల్లోని ఆదివాసి గ్రామాలకు సైతం కాలినడకన వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. పనిలోపనిగా వైద్య శిబిరాలు నిర్వహించి మందులు పంపిణి చేసారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలో ఏర్పాటు చేసిన 31 కేంద్రాల ద్వారా 3541 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సిన లక్ష్యానికి గాను 3368 మందికి పోలియో చుక్కలు అందించారు. వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బూత్‌లో జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని మట్టెవాడ శివారు దొరవారితిమ్మాపురం గ్రామానికి కొంత దూరం కాలినడకన వెళ్లిన వైద్యాధికారి, సిబ్బంది అక్కడ ఉన్న 8 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లక్ష్యం పూర్తి చేసారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసారు. ఇదిలా ఉండగా మండలంలోని తీగలవేణి పిహెచ్‌సి పరిధిలోని గ్రామాలలో 1198 మంది చిన్నారులకు పోలీయో చుక్కలు వేయడం లక్ష్యం కాగా ఆదివారం 11 బూత్‌ల ద్వారా 1162 మందికి చుక్కల మందు వేసారు. ఇక్కడ ఈ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు వచ్చిన జిల్లా ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర్‌రావు కూడా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేసారు. వైద్యాధికారి రాంబాబు ఆధ్వర్యంలో తీగలవేణి పిహెచ్‌సి పరిధిలో పల్స్‌పోలియో కార్యక్రమం కొనసాగింది. మొత్తంగా మండల వ్యాప్తంగా 4739 మంది చిన్నారులకు పోలియో చుక్కలు లక్ష్యం కాగా ఆదివారం ఒక్కరోజే 4530 మందికి సిబ్బంది పోలియో చుక్కలు వేసారు. ఇక సోమ, మంగళవారాల్లో పోస్ట్ పోలియో కార్యక్రమం చేపట్టనున్నారు. ఇంటింటికి వెళ్లి ఇంకా చుక్కలు వేయకుండా మిగిలిపోయిన వారిని గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయనున్నారు. ఆదివారం నాటి కార్యక్రమంలో రెండు పిహెచ్‌సిల వైద్య సిబ్బందితో పాటు ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద సంఘటనపై కేసు నమోదు

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*

మండలంలోని మర్రిమిట్ట సమీపంలోని రాళ్లవాగు వద్ద ఈనెల 2 రాత్రి జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనపై ఆదివారం గూడూరు పోలీసులు కేసు నమోదు చేసారు. నెక్కొండ మండలం అలంకానిపేటకు చెందిన కొమ్ము రంజిత్, గూడూరు మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ గ్రామానికి చెందిన మైదం రాజులు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని వెనక నుండి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టగా రంజిత్ అక్కడికక్కడే మృతి చెందగా రాజు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్న వారు కారును అక్కడే వదిలేసి పారిపోయారు. దీంతో కారులో ఎవరున్నారు...ఎంతమంది ఉన్నారు...అన్నది తెలియకుండాపోయింది. కాగా మృతుడు రంజిత్ తండ్రి పెద్దవీరయ్య ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ సిహెచ్ నగేష్ తెలిపారు.

# గంగారం మండలంలో పల్స్‌పోలియో

*గంగారం, మార్చి 3, ప్రభాతవార్త*

ఏజెన్సీలో పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్‌పోలియోలో మండల వ్యాప్తంగా 99 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి వైద్యారోగ్యశాఖవారు ఔరా అనిపించుకున్నారు. మండలంలోని గంగారం పిహెచ్‌సి పరిధిలో 783 మంది చిన్నారులకు గాను 769 మందికి పోలీయో చుక్కలు వేసారు. ఇందుకొరకు 12 కేంద్రాలను ఏర్పాటు చేసి ఉదయం నుండి సాయంత్రం వరకు చుక్కలు వేసే కార్యక్రమం కొనసాగించారు. అదేవిధంగా కోమట్లగూడెం పిహెచ్‌సి పరిధిలో 561 మంది చిన్నారులకు గాను 560 మందికి పోలీయో చుక్కలు వేసి దాదాపు తమ లక్ష్యాన్ని పూర్తి చేసారు. మండలంలో కొనసాగిన పల్స్‌పోలీయో కార్యక్రమాన్ని జిల్లా ఎన్‌సిడి పిఓ నాగేశ్వర్‌రావు పరిశీలించి చిన్నారులకు పోలీయో చుక్కలు వేసారు. ఈ కార్యక్రమంలో గంగారం, కోమట్లగూడెం వైద్యాధికారులు ప్రత్యూష, మురళీధర్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*

గూడూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వేదికగా మారింది. ఈపాఠశాలలో విద్యనభ్యసించిన 1993-94 విద్యా సంవత్సరానికి చెందిన ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థులందరు ఆదివారం పాఠశాలకు చేరుకొని సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన అప్పటి గురువులైన పోచయ్య, ఇబ్రాహిం, మాణిక్యం, శ్రీధర్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ సమావేశమై అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ విద్యార్థులైన ఆర్ఎంపి వైద్యుడు బట్టు సారయ్య, నూకల రాజు, కాయితోజు భాస్కర్, బొద్దుల రమేష్, అమ్మ అజయ్, పుట్ట అయిలయ్య, వాంకుడోతు బద్యల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసి సమ్మేళనాన్ని విజయవంతం చేసారు.



# లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*కేసముద్రం, మార్చి 3, ప్రభాతవార్త*



మానుకోట జిల్లా కేంద్రంలో ఈనెల 16 నిర్వహించనున్న లోక్‌అదాలత్‌ను పెండింగ్ కేసులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని రూరల్ సిఐ సర్వయ్య కోరారు. కేసముద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబాద్ రూరల్ సర్కిల్‌లోని కేసముద్రం, మహబూబాబాద్ రూరల్, కురవి పోలీస్‌స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన ఇరు వార్గలకు చెందినవారు ఈ లోక్‌అదాలత్‌లో రాజీ పడి పరిష్కారం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట కేసముద్రం ఎస్‌ఐ వంశీధర్ ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*గుండాల ప్రభాతవార్త:*

గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2011-12 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించుకున్నారు. దాదాపుగా వందమంది విద్యార్థులు హాజరై వారు చదువుకున్న పాఠశాల గదులు, ఆడుకున్న పాఠశాల ఆవరణ, ఆటపాటలు జ్ఞాపకం చేసుకొని వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకొని ఒకరికి ఒకరు అలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆత్మీయ పులకరింపులతో యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అట్ల విష్ణువర్ధన్ రెడ్డి, గూడెల్లి వెంకన్న, చంద్రకళ, శ్రీపతి నరేందర్, గొడుగు బాలరాజు, దేవనబోయిన ఐలయ్య, రమేష్‌లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు జ్ఞాపికాలు అందజేసి కార్యక్రమం ముగించారు.

# పోలియోరహిత జిల్లాగా తీర్చిదిద్దుటకు కృషి

**- బాధ్యతాయుతంగా పిల్లలకు పోలియోచుక్కలు వేయించాలి**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లాను పోలియోరహిత జిల్లాగా మార్చుటకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్ అన్నారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని కమ్యునిటిహెల్త్ సెంటర్‌లో కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్ తన కుమారుడు అర్హాన్‌ఫాజ్‌కు ఆయన సతీమణి డాక్టర్ అమీన్‌తో కలిసి మొదటిసారిగా పోలియోచుక్కలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పక్కా ప్రణాళికతో వైద్యసిబ్బందికి తగు సూచనలు జారీచేసి చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో 293పల్స్ పోలియో కేంద్రాలు, 16మొబైల్ టీమ్స్, 76హై రిస్క్ ప్రాంతాలు 29రూట్లలో 1172మంది వైద్యసిబ్బందితో పల్స్ పోలియో చుక్కలు వేయుటకు పక్కా ప్రణాళిక రూపొందించామన్నారు. ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేయించుకోని వారిని గుర్తించి ఇంటింటికి తిరిగి చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పోస్టింగ్ వచ్చాక మొదటిసారి తన కుమారుడికి పోలియో చుక్కలు వేయడం సంతోషంగా ఉందని ఈసందర్భంగా కలెక్టర్ తెలిపారు. అప్పుడే పుట్టిన పాపనుంచి ఐదుసంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికి విధిగా బాధ్యతాయుతంగా ప్రతీ ఒక్కరూ ఓలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యునిటి హెల్త్‌సెంటర్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, రవీందర్‌గౌడ్, సుధీర్‌కుమార్, సంధ్య, జనార్ధన్, స్థానిక ఎంపీటీసీలు నరసింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్‌పై కొండా చూపు..!

*మొదటి పేజీ తరువాయి :*



అయ్యాయని తెలుస్తోంది. ఈ క్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు మొత్తం 15మంది త్వరలోనే కాంగ్రెస్ గూటికి చేరుతామని కొండా దంపతులకు హామి ఇచ్చినట్లు తెలుస్తోంది. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో వారంతా కాంగ్రెస్ కండువా కప్పుకొనున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఐదారుగురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం హస్తం గూటికి చేరేందుకు సిద్ధమయ్యారని విశ్వనీయ సమాచారం. ఈ తతంగం అంతా పూర్తయిన తరువాత కాంగ్రెస్ బలాన్ని బేరీజు వేసుకొని మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నట్లు సమాచారం. కాగా. గ్రేటర్ వరంగల్ పాలకవర్గం ఏర్పడి వచ్చే మే నెలతో మూడేళ్లు పూర్తికానున్నాయి. పార్టీలో చేరికల తరువాత అంతా సవ్యంగా ఉంటే మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉన్నట్లు తెసింది. ఈ మేరకు బిఆర్ఎస్‌ను ఖాళీ చేయించి కాంగ్రెస్ బలాన్ని పెంచుకునే దిశలో హస్తం పార్టీ నేతలు సీరియస్‌గా పనిచేస్తున్నారని తెలుస్తోంది.

# రెడ్ క్రాస్ సొసైటీలో పల్స్‌పోలియో విజయవంతం

**-పల్స్‌పోలియో మోడడల్ కేంద్రంగా రెడ్ క్రాస్ సొసైటి- సిరిసిల్ల రాజయ్య**

**-హనుమకొండ రెడ్ క్రాస్ సేవలను కొనియాడిన-సిరిసిల్ల**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*




జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో హనుమకొండ రెడ్‌రకాస్ సొసైటీ ఆవరణంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్, రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు సిరిసిల్ల రాజయ్య పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ లోక్‌సభ మాజీ సభ్యులు సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ భారతదేశంలో పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి సహకరించాలని కోరారు. హనుమకొండ రెడ్ క్రాస్ సేవలను కొనియాడి పాలకవర్గాన్ని అభినందించారు. హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గం 0–5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డా.పి.విజయంచదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి.శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, డా.యం శేషు, మాధవ్, పొట్లపల్లి శ్రీనివాసరావు, బాశెట్టి హరిప్రసాద్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.వి.వాణి తదితరులు పాల్గొన్నారు.

## ద్వజస్తంభ, నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

శ్రీదామేశ్వర ఆలయ ప్రతిష్ట మహోత్సవం శివలింగసహిత గణేశ, సుబ్రమణ్య, భవానీమాత, ద్వజ స్థంబ, నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దామెర మండల కేంద్రంలో దామేశ్వర ఆలయ ప్రతిష్ట,మహోత్సవ శివలింగ సహిత గణేశ, సుబ్రమణ్య, భవానీమాత, ద్వజస్థంబ, నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువా కప్పి పూల మాలతో సత్కరించారు. అనం తరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు

*మొదటి పేజీ తరువాయి :*



కలెక్టర్ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. తద్వారా పోలియో నిర్మూలన జరుగు తందని దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. మహబూ బాబాద్ జిల్లాను 100శాతం పోలియో రహిత జిల్లాగా మార్చడంలో అందరి సహకారం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పోగ్రాం ఆఫీసర్ డిఐఓ డాక్టర్ విజయ్‌కుమార్, యూపిఎస్సి మెడికల్ ఆఫిసర్ డాక్టర్ విజయ్‌కుమార్, కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ కృష్ణార్జునరావు, సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, పల్స్ పోలియో నోడల్ ఆఫిసర్ శ్రీకాంత్, కె.వి రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ గీత, డిపివో రుక్ముద్దిన్, డాక్టర్ కిరణ్మయి, విజయకుమారి, వైద్యసిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

**-డిఎస్పి తిరుపతిరావు**

*మహబూబాబాద్,మార్చి3,ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లాలో అల్లర్లు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పి తిరుపతిరావు హెచ్చ రించారు. ఆదివారం రౌడీ షీటర్‌లను స్టేషన్‌కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి గొడవల్లో పాల్గొన కూడదన్నారు. చట్టానికి లోబడి నడుచుకోవాలని ఎవరైనా చట్టాన్ని అతి క్రమిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ పెండ్యాల దేవేందర్, ఎస్సైలు పవన్, అరుణ్, శివ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలియో రహత సమాజాన్ని నిర్మిద్దాం

**కలెక్టర్ పి.ప్రావీణ్య**

*పోచమ్మ మైదాన్, మార్చి 03, ప్రభాతవార్త*



ఐదేళ్ల లోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. వరంగల్ నగరంలోని దేశాయిపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, అడిషనల్ డిఎంహెచ్ గోపాల్‌రావు, జిల్లా ఇమ్ము నైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాశ్, మెడికల్ ఆఫీసర్ భరత్, జిల్లా మాస్ మీడియా అధికారి అనిల్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ పాల్గొన్నారు.

